మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 60 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



# కేబినేట్ భేటీ వాయిదా

## ఇసి అనుమతి కోసం రాత్రి 7గంటల వరకు ఎదురుచూపులు

సచివాలయంలోనే సిఎం,మంత్రులు, సిఎస్,అధికారులు

సోమవారం వరకు అనుమతి కోసం ఎదురు చూడాలని నిర్ణయం

లేకపోతే మంత్రులతో కలసి ఢిల్లీలో ఇసిని కలుస్తామన్న సిఎం రేవంత్

రైతులు, రుణమాఫీ తదితర అంశాలపై చర్చించాలనుకున్నట్లు వెల్లడి

**కాళేశ్వరంపై ఎన్‌డిఎస్‌సి నివేదికపై సిఎం మంత్రులతో చర్చ**



హైదరాబాద్, (ప్రజా మంటలు): ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో రైతుల సంక్షేమం, అత్యవసరమైన అంశాలపై చర్చించలేకపోయామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసీ నుంచి అనుమతి ఎప్పుడు వస్తే.. అప్పుడే కేబినెట్ భేటీ జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. సోమవారం లోపు ఈసీ నుంచి అనుమతి రాకపోతే, అవసరమైతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి అనుమతి కోరుతామని చెప్పారు. ఇసి అనుమతి లేని కారణంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం వాయిదా పడింది. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి రాకపోవడంతో కేబినెట్ భేటీని రద్దు చేశారు. శనివారం సాయంత్రం మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకోవాలని భావించింది. ఇందుకు సంబంధించిన అజెండాను కూడా సీఎస్ సిద్ధం చేశారు. కానీ, ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు సచివాలయం నుంచి తిరిగి వెళ్లి పోయారు. ఈసీ అనుమతి వచ్చినప్పుడే కేబినెట్ భేటీ నిర్వహించాలని నిర్ణయించారు. ఎల్లుండి లోపు ఈసీ అనుమతి రాకపోతే మంత్రులతో కలిసి దిల్లీ వెళ్లి ఈసీ అనుమతి కోరాలని సీఎం నిర్ణయించారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో పాటు, నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఈనెల 27న ఉండటంతో కేబినెట్ సమావేశానికి ఈసీ అనుమతించలేదని సమాచారం. శనివారం మధ్యాహ్నం కేబినెట్ సమావేశం నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కానీ ఒక వైపు లోక్‌సభ ఎన్నికల కోడ్, మరో వైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో కేబినెట్ సమావేశానికి అనుమతించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈసీని కోరింది. కానీ శనివారం రాత్రి వరకు ఈసీ నుంచి అనుమతి రాలేదు. ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కేబినెట్ భేటీ నిలిచిపోయింది. ఈసీ నుంచి ఏ క్షణమైన అనుమతి వస్తుందని మంత్రులు అందరూ శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సచివాలయంలోనే వేచి ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు అన్ని విభాగాల అధికారులు కేబినేట్ భేటీకి హాజరయ్యేందుకు ఆఫీసులకు చేరుకున్నారు. కానీ రాత్రి 7 గంటల వరకు ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో కేబినేట్ భేటీ జరగలేదు. దీంతో చేసేదిలేక సీఎంతో పాటు మంత్రులు వెనుదిరిగి వెళ్లారు.రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన పలు కీలకమైన విషయాలపై ఈ భేటీలో చర్చించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండా సిద్ధం చేసుకుంది. కానీ తెలంగాణ కేబినేట్ సమావేశం వాయిదా పడింది. ఈసీ స్పందించకపోవడంతో మంత్రివర్గ సమావేశాన్ని వాయిదా వేసినట్లు సర్కార్ తెలిపింది. ఇదిలావుంటే పర్మిషన్ పై క్లారిటీ రాకపోవటంతో.. సెక్రటేరియట్ లో ఇరిగేషన్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, కొండా సురేఖ సహా.. ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు, కాళేశ్వరం ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అయితే, ఈ సమీక్ష అనంతరం కొద్దిసేపు వేచి చూసిన సీఎం, మంత్రులు.. అప్పటికీ ఈసీ నుంచి క్లారిటీ ఇవ్వకపోవడంతో సచివాలయం నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో కొన్ని కీలక అంశాలను చర్చించలేకపోయామన్నారు. కేబినేట్ భేటీపై సోమవారం లోగా ఈసీ అనుమతి కోసం వేచి చూస్తామన్నారు. అవసరమైతే.. మంత్రులతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలుస్తామని సీఎం చెప్పారు.

# బలమైన ప్రభుత్వంతోనే శత్రుదేశాలకు వణుకు

అప్పడే మనవైపు కన్నెత్తి చూడాలంటే ఆలోచిస్తారు

అయోధ్య, కాశ్మీర్ సమస్యలను పరిష్కరించాం

అధికారం కోసం కాంగ్రెస్ ఆచరణసాధ్యం కాని హామీలు

అవి అమలు చేస్తే దేశం దివాళా తీయడం ఖాయం

పదేళ్లలో మా లక్ష్యం ఎంత బలంగా ఉందో చాటాం

అంబాలా, ముంబై ప్రచారంలో ప్రధాని మోడీ



అంబాలా/ముంబై,మే18 (ప్రజా మంటలు): కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండాల్సిన అవసరాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనొక్కిచెప్పారు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువు మనపై ఏది చేయాలన్నా ఒకటికి వంద సార్లు ఆలోచిస్తాడని అన్నారు. ఎన్నికల ఘట్టం చివరిదశకు చేరుకుంటున్న వేళ ప్రధాని మోడీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. హర్యానాలోని అంబాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ శనివారంనాడు ప్రసంగించారు. ఆరో విడత ఎన్నికల్లో భాగంగా హర్యానాలోని 10 లోక్‌సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరుగనుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశంలో బలమైన ప్రభుత్వం ఉంటే, శత్రువులు మనపై ఏది చేయడానికైనా ముందు వందసార్లు ఆలోచిస్తారు. పాకిస్థాన్ 70 ఏళ్ల నుంచి భారతదేశానికి ఇక్కట్లపాలు చేస్తోంది. వాళ్లకు చేతిలో బాంబులు ఉన్నాయి. ఇవాళ వాళ్ల చేతుల్లో భిక్షాపాత్ర ఉంది. బలమైన ప్రభుత్వం అనేది ఉంటే శత్రువులు వణుకుతారని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌ను ప్రస్తావిస్తూ, అక్కడి పరిస్థితిని బలహీన ప్రభుత్వం ఉంటే మార్చగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయాన్ని ఓసారి గుర్తుచేసుకుంటే హర్యానాలోని వీరమాతలు రేయింబవళ్లు ఆందోళనతో ఉండేవారనీ, ఈరోజు పదేళ్లుగా అవన్నీ ఆగిపోయాయని చెప్పారు. బలమైన మోదీ ప్రభుత్వం 370వ అధికరణ అనే గోడను కూల్చేసిందని, కశ్మీర్ అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడడానికి మరో 17 రోజులే ఉన్నాయని, నాలుగు విడతల పోలింగ్‌లో ఇండియా కూటమి ఎత్తులను ప్రజలు చిత్తుచేశారని అన్నారు. దేశభక్తి నరనరాల్లో ఉన్న రాష్ట్రం హర్యానా అని, దేశవ్యతిరేక శక్తులు ఏవో ఇక్కడి ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. ప్రజల కలలు పండించడమే తన రిజల్యూషన్ అని, అదే తన గ్యారెంటీ అని మోదీ హామీ ఇచ్చారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా

మిగతా 2లో..

# బీజేపీ కుట్రలో భాగమే బిభవ్ అరెస్ట్..

## జైల్ భరోకు పిలుపునిచ్చిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ,మే18 (ప్రజా మంటలు): ఆప్ ఎంపీ స్వాతి మలివాల్ పై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్ కుమార్ దాడి అంశం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అయితే ఈ కేసులో శనివారం ఢిల్లీ పోలీసులు బిభవ్ ను అరెస్ట్ చేశారు. దీంతో ఈ అంశంపై కేజ్రీవాల్ స్పందించారు. బిభవ్ కుమార్ ను కుట్ర పూరింతం గానే అరెస్ట్ చేయించారంటూ ఆయన ఆరోపించారు. ఇదంతా బీజేపీ గేమ్ ప్లాన్ అని మండిపడ్డారు. ఇదే సమయంలో బీజేపీకి కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తమ పార్టీని అణచి వేయలేరని కేజ్రీవాల్ అన్నారు. ఇప్పటికే సంజయ్ సింగ్ ను జైల్లో పెట్టించిన బీజేపీ ఇప్పుడు బిభవ్ పై కక్ష కట్టిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే కాషాయ పార్టీకి కేజ్రీవాల్ సవాల్ విసిరారు. రేపు (ఆదివారం) తన పార్టీ ముఖ్య నేతలతో కలిసి

మిగతా 2లో..

# ఎన్నికల ప్రచారం కోసమే పోటీకి దూరం



రాయబరేలీ, అమేథీలు గాంధీ కుటుంబంతో విడదీయలేనివి

ఇక్కడి ప్రజలతో మాకు నిరంతర సంబంధాలు

ఓటమి భయంతో తప్పకున్నారన్న విమర్శలకు కౌంటర్

మోడీ భయంతోనే వదోదర వదిలి పెట్టారా అని ఎదురు ప్రశ్న

మీడియ సమావేశంలో ప్రియాంక సూటిగా సమాధానాలు

న్యూఢిల్లీ,మే18 (ప్రజా మంటలు): ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంపైనే తాను ప్రధానంగా దృష్టి కేంద్రీకరించానని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు. అందువల్లే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడంలేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. తాను, సోదరుడు రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో దిగితే బీజేపీ లాభ పడుతుందని అభిప్రాయపడ్డారు అయితే అమేఠీ, రాయ్‌బరేలీని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ వదులుకోదని ఈ సందర్భంగా ప్రియాంక పేర్కొన్నారు. శనివారం న్యూఢిల్లీలో ప్రియాంక గాంధీ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా మీరు.. ఈ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదంటూ అడిగిన ప్రశ్నకు ప్రియాంక గాంధీ పైవిధంగా సమాధానమిచ్చారు.గత పక్షం రోజులుగా రాయ్‌బరేలీలో తాను ప్రచారం చేస్తున్నానని తెలిపారు. అలాగే రాయ్‌బరేలీతో గాంధీ ఫ్యామిలీకి గతం నుంచి సంబంధాలు ఉన్నాయని.. అవి కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. తాము రాయ్‌బరేలీ నుంచి విజయం సాధించకపోయినా.. తాము ఇక్కడికి వస్తామని.., ప్రజలను కలుస్తామని.. వారితో మమేకమవుతాని ఈ నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు సైతం తమపై అంత నమ్మకముందన్నారు.కేరళలోని వాయ్‌నాడ్ నుంచే కాకుండా గాంధీ ఫ్యామిలీకి కంచుకోట రాయ్‌బరేలీ నుంచి సైతం రాహుల్ గాంధీ

మిగతా 2లో..

# ఓటర్లను రెచ్చగొడుతున్న మోడీ

బుల్‌డోజర్లు మావద్ద అయితే లేవు - రెగ్గొట్టేవారిపై ఇసి చర్యలు తీసుకోవాలి

ఇండియా కూటమి చట్టబద్దంగా పాలిస్తుంది - ముంబైలో ఉమ్మడి మీడియా సమావేశంలో ఖర్గే



ముంబై,మే18 (ప్రజా మంటలు): లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓటర్లను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. విపక్ష 'ఇండియా'కి ఓటు వేసి గెలిపిస్తే రామాలయంపై బుల్డోజర్ నడిపిస్తుందంటూ పదేపదే ప్రధాని చేస్తున్న వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్సీపీ-ఎస్పీ నేత శరద్ పవార్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరేతో కలిసి ముంబైలో శనివారంనాడు నిర్వహించిన మీడియా సమావేశంలో ఖర్గే పాల్గొన్నారు. ఇప్పటి వరకూ మాదగ్గర బుల్డోజర్లు లేవు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్న వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి. ప్రధానమంత్రే స్వయంగా ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలను రెచ్చగొడు తున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ ప్రకారం అన్నింటినీ పరిరక్షిస్తాం.

మిగతా 2లో..

# ఐదో దశ పోలింగ్‌కు ముగిసిన ప్రచారం


## 20న జరగనున్న ఐదో దశ పోలింగ్

న్యూఢిల్లీ,మే18 (ప్రజా మంటలు): లోక్ సభ ఎన్నికల్లో భాగంగా 5వ విడత ఎన్నికలకు ఈ సాయంత్రం ప్రచారం ముగిసింది. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఐదో దశ పోలింగ్ మే 20న జరగనుంది. ఈ దశలో 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 స్థానాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మే 20న జరగనున్న ఐదో దశలో బీహార్‌లో 5, జార?ండ్‌లో 3, మహారాష్ట్రలో 13, ఒడిశాలో 5,

మిగతా 2లో..




## ప్రజా నాడి




# హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం

లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం

వరద నీటితో పొంగిపొర్లుతున్న నాలాలు

హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు

అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం

ఉమ్మడి మెదక్, భూపాలపల్లిలో జోరువాన

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్

వాతావరణశాఖ వెల్లడి

తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

అకాల వర్షాలతో చల్లబడ్డ వాతావరణం

సూర్యతాపం నుంచి ప్రజలకు ఉపశమనం



హైదరాబాద్, (ప్రజా మంటలు): రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో వర్షం దంచికొట్టింది. మధ్యాహ్నం నుంచి కూడా వాతావరణం చల్లబడి ఉండగా,

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

## బీజేపీ కుట్రలో భాగమే బిభవ్ అరెస్ట్..

బీజేపీ ప్రధాన కార్యాలయానికి వస్తానని అన్నారు. ఎంత మందిని అరెస్ట్ చేస్తారో చూస్తామంటూ సవాల్ విసిరారు. మే 19న మధ్యాహ్నం 12 గంటలకు అంతా కలిసి బీజేపీ ప్రధాన కార్యాలయానికి వెళ్తామని ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీపై కేజ్రీవాల్ విరుచుకుపడ్డారు. మోదీ తమ నేతలను ఒక్కొక్కరిగా అరెస్ట్ చేయిస్తున్నారని ఆరోపించారు. అందరినీ ఒకే సారి అరెస్ట్ చేయండి అంటూ కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. కేజ్రీవాల్ నివాసంలో తనపై దాడి జరిగిందంటూ ఎంపీ స్వాతి మలివాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఆమె వాంగ్మూలంతో ఈ వివాదం మరింత రాజుకుంది. ఇదే సమయంలో కేజ్రీవాల్ నివాసం వద్ద ఆ రోజు జరిగిన సంఘటనకు సంబంధించిన వీడియోలను ఆప్ విడుదల చేసింది. దీనిపై స్వాతి మలివాల్ కూడా ట్విట్టర్ వేదికగా హిట్ మ్యాన్ అంటూ స్పందించారు. అనంతరం ఆమె ఫిర్యాదు మేరకు శనివారం పోలీసులు బిభవ్ ను అరెస్ట్ చేయగా..ఈ సంఘటనపై ట్విటర్ వేదికగా కేజ్రీవాల్ స్పందించారు. బీజేపీ టార్గెట్ గా విమర్శలు గుప్పించారు. బీజేపీ కుట్రలో భాగమే బిభవ్ అరెస్ట్ అని అన్నారు. పేదల కోసం మొహల్లా క్లినిక్ లు, ప్రభుత్వ పాఠశాలలు, 24 గంటల విద్యుత్ సౌకర్యం కల్పించడం నేరమా.. అందుకేనా మమ్మల్ని జైల్లో వేస్తున్నారు అంటూ నిలదీశారు. ఎంత మంది ఆప్ నేతలను జైల్లో పెట్టినా.. అంతకు వంద రెట్లు ఎక్కువ మందిని దేశం తయారు చేస్తుందని అన్నారు.

## బలమైన ప్రభుత్వంతోనే శత్రుదేశాలకు వణుకు

... రేయింబవళ్లు పనిచేస్తానని, వికసిత్ భారత్‌కు పేదలు, యువకులు, మహిళలు, రైతులు నాలుగు మూల స్తంభాలని చెప్పారు. నా దేశం, నా హిందుస్థాన్ బలపడాలనే ఆలోచనతో ఈ నాలుగు స్తంభాలను పటిష్టం చేస్తానని అన్నారు. ఇకపోతే తరవాత మహారాష్ట్రలో పర్యటించారు. కాంగ్రెస్ చెబుతున్న మేనిఫెస్టోలోని హామీలు అమలు చేస్తే భారత్ దివాళా తీయడం ఖాయమని ప్రధాని మోదీ విమర్శించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం ముంబయిలో పర్యటించారు. ప్రతిపక్ష ఇండియా కూటమి ముంబయికి నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోని మావోయిస్టుతో పోల్చిన ఆయన.. దాన్ని అమలు చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ పతానావస్థకు చేరుతుందని చివరకు భారత్ దివాళా తీస్తుందని విమర్శించారు. మనుగడే కష్టంగా మారిన కాంగ్రెస్ ఇష్టానుసారంగా హామీలు ఇస్తోంది. దేవాలయాల్లో బంగారం, మహిళల మెడలో మంగళసూత్రాలపై ఆ పార్టీ కన్ను పడింది. 50 శాతం వారసత్వ పన్ను విధానాన్ని అమలు చేయాలని భావిస్తోంది. ప్రజల ఆస్తిని ఎక్స్ రే తీసి, ఓట్ జిహాద్ గురించి మాట్లాడే వారి ఓటు బ్యాంకుకు అప్పగిస్తోంది. పది సంవత్సరాల పాలనాకాలానికి సంబంధించిన రిపోర్ట్ కార్డు, 25 సంవత్సరాల దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం నా వద్ద ఉన్న ప్రణాళికలు ఒక వైపు, పదుల సంఖ్యలో ప్రధాని అభ్యర్థులు ఉన్న ఇండియా కూటమి మరో వైపు నిలబడ్డాం. ప్రజలు ఎటు వైపు ఉండాలో ఇప్పటికే తేల్చేశారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం, జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దైనా అతి కష్టంతో కూడుకున్న పనులు. వాటిని మా హయాంలో పూర్తి చేయగలిగాం. ఇవన్నీ మీ విలువైన ఓటుని సరైన నాయకత్వానికి అప్పగించడం వల్లే అయ్యాయి. మరోసారి బీజేపీ సర్కార్‌ని ఆశీర్వదించండని ప్రధాని మోదీ ఓటర్లను కోరారు.

## ఐదో దశ పోలింగ్‌కు ముగిసిన ప్రచారం

ఉత్తరప్రదేశ్‌లో 14, పశ్చిమ బెంగాల్‌లో 7, జమ్మూ %డ% కాశ్మీర్, లడఖ్‌లో ఒక్కో స్థానానికి పోలింగ్ జరగనుంది. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలీ, ల,క్నో కైసరగంజ్‌బీ బీహార్‌లోని హాజీపూర్, సరన్‌బీ మహారాష్ట్రలోని ముంబై నార్త్, ముంబై నార్త్-వెస్ట్, ముంబై నార్త్-ఈస్ట్, ముంబై నార్త్-సెంట్రల్, ముంబై సౌత్, ముంబై సౌత్-సెంట్రల్, కళ్యాణ్ నియోజకవర్గాలకు ఈ దశలో పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాయ్ బరేలి బరిలో నిలవగా, అమేథీ బరిలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ బీజేపీ నుంచి రెండో సారి గెలవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇక కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ లక్నో బరిలో నిలిచారు. చిరాగ్ పాశ్వాన్ బీహార్‌లోని హాజీపూర్ బరిలో ఉన్నారు. కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ముంబై నార్త్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. జమ్మూ కాశ్మీర్ లోని బారాముల్లా స్థానంలో నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా పోటీ చేస్తున్నారు.

## ఓటర్లను రెచ్చగొడుతున్న మోడీ

మేము రాజ్యాంగాన్ని అనుసరిస్తాం అని ఖర్గే స్పష్టం చేశారు. మహారాష్ట్రలో నిజమైన పార్టీకి బదులు బీజేపీకి మద్దతిస్తున్న వర్గాలకు ఎన్నికల కమిషన్ గుర్తులను కేటాయించడాన్ని ఆయన తప్పుపట్టారు. నయవంచన, కుట్రలతో మహారాష్ట్రలో చట్టవిరుద్ధంగా 'మహాయుతి' ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రధానమంత్రే స్వయంగా దీనికి మద్దతిచ్చారని, మహారాష్ట్రలో ర్యాలీలు కూడా తీశారని అన్నారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తుంటారని ఆరోపించారు. నిజమైన పార్టీల నుంచి గుర్తులు లాక్కుని బీజేపీకి మద్దతిచ్చే పార్టీలకు వాటిని కేటాయించడం వంటి నిర్ణయాలన్నీ మోదీ ఆదేశాల మీదే జరుగుతున్నాయన్నారు. మహారాష్ట్రలో 'ఇండియా' కూటమి పనితీరుపై ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 48 సీట్లలో 46 సీట్లు తమ కూటమి గెలుచుకుంటుందని, ప్రజలే స్వయంగా ఈ విషయం చెబుతున్నారని అన్నారు. తమ కూటమి బీజేపీని ఓడించి గరిష్టంగా సీట్లు గెలుచుకోవడం ఖాయమని చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ మధ్య ఎన్నికల డైనమిక్స్‌పై అడిగిన ఒక ప్రశ్నకు ఖర్గే సమాధాన మిస్తూ, ఢిల్లీలో రెండు పార్టీలు బీజేపికి వ్యతిరేకంగా కలిసి పనిచేస్తున్నాయని, పంజాబ్‌లో వేర్వేరుగా పోటీలో ఉన్నాయని చెప్పారు. ఇది ప్రజాస్వామ్యం. బీజేపీని ఓడించడానికి ఏమి చేయాలో అది చేస్తాం అని ఖర్గే తెలిపారు. లోక్‌సభ ఐదో విడత ఎన్నికల్లో భాగంగా మహారాష్ట్రలోని 6 నియోజకవర్గాల్లో మే 20న పోలింగ్ జరగనుంది. ధులే, దిండోరి, నాసిక్, కల్యాణ్, పాల్ఘర్, భివాండీ, థానే నియోజకవర్గాలు ఇందులో ఉన్నాయి.

## ఎన్నికల ప్రచారం కోసమే పోటీకి దూరం

ఎన్నికల బరిలో నిలిచారని ఈ సందర్భంగా ప్రియాంక గుర్తు చేశారు. రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి తన తల్లి సోనియాగాంధీ దశాబ్దాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. అయితే ఈ ఏడాది తొలినాళ్లలో ఆమె రాజ్యసభకు వెళ్లారని వివరించారు. తాను రాయ్‌బరేలీలో, రాహుల్ అమేఠీలో 15 రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే.. దేశవ్యాప్తంగా పార్టీ తరపున ప్రచారాన్ని ఎవరు నిర్వహిస్తారని ప్రియాంక ఈ సందర్భంగా ప్రశ్నించారు. అయితే తాను ఎన్నికల్లో పోటీ చేయడంపైన కానీ.. పార్లమెంటేరియన్ కావడంపై కానీ ఆలోచన లేదన్నారు. కానీ పార్టీ తనకు ఏ పని చేయమంటే.. ఆ పని చేసేందుకు తాను సిద్దమని ప్రియాంక గాంధీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రజలు భావిస్తే.. అ క్రమంలో ఎన్నికల బరిలో దిగుతానని ప్రియాంక స్పష్టం చేశారు. మరోవైపు ప్రియాంక గాంధీ ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని అర్థమైందని.. అందుకే ఆమె ఎన్నికల బరిలో దిగలేదంటూ బీజేపీ చేస్తున్న ఆరోపణలను ఈ సందర్భంగా ఆమె ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఏమి బీజేపీ చెప్పినట్లు నడుచుకోవడం లేదని.. బీజేపీ విమర్శలను ఖండించారు. ఇక అమేఠీని రాహుల్ గాంధీ వదిలి.. రాయ్ బరేలీని ఎంచుకోవడంపై బీజేపీ చేస్తున్న విమర్శలను ప్రియాంక తిప్పికొట్టారు. 2014లో ప్రధాని మోదీ గుజరాత్‌లోని వడోదరలో పోటీ చేశారని గుర్తు చేశారు. అనంతరం ఆయన వారణాసి నుంచే ఎన్నికల బరిలో నిలుస్తున్నారని తెలిపారు. అంటే మోదీ వడోదరను భయంతో వదిలివేశారా?అని ప్రియాంక ప్రశ్నించారు.ఇక గత ఎన్నికల్లో అమేఠీ నుంచి బరిలో దిగిన రాహుల్ గాంధీ.. బీజేపీ అభ్యర్థి స్మృతీ ఇరానీ చేతిలో 55 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఆ క్రమంలో అమేఠీలో మరోసారి రాహుల్ బరిలో దిగితే ఇరానీ చేతిలో ఓటమి తప్పదని భయపడ్డారని .. అందుకే రాహుల్ గాంధీ ఈ సారి రాయబరేలి నుంచి బరిలో దిగారంటూ బీజేపీ ఆరోపణలు సందిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రియాంక గాంధీ పైవిధంగా స్పందించారు.

## రాయబరేలితో మాకు చిన్ననాటి అనుబంధం

### సోదరితో సంభాషణలను ఎక్స్‌లో పోస్ట్ చేసిన రాహుల్

న్యూఢిల్లీ,మే18(ప్రజా మంటలు): రాయబరేలితో తన కుటుంబ సభ్యులకు, తనకు ఉన్న అనుబంధాన్ని, తన చిన్ననాటి జ్ఞాపకాలను ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న రాహుల్ గాంధీ గుర్తు చేసుకున్నారు. ఇందుకు సంబంధించి తన సోదరి ప్రియాంక గాంధీకి, తనకు మధ్య జరిగిన సంభాషణల వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. దేశం సాధించిన పురోగతిలో రాయబరేలిది కీలక పాత్ర అని, ఒకప్పుడు స్వాతంత్య్ర పోరాటంలో ఈ ప్రాంతం దిశానిర్దేశర చేసిందని, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలకు కూడా కేంద్రంగా ఉండేదని రాహుల్ ఈ వీడియోలో పేర్కొన్నారు. రాయబరేలి నుంచి మరోసారి దేశానికి పురోగతి, అభివృద్ధి పథాన్ని చూపాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

ఃాజకీయాలు, కుటుంబ సంబంధాలపై బీజేపీ నేతలపై పరోక్షంగా రాహుల్ విసుర్లు విసిరారు. తన కుటుంబ సభ్యులను తాను గౌరవిస్తానని, అందరితో మంచి సంబంధాలు కొనసాగిస్తుంటానని, తమ మధ్య రాజకీయాలకు తావుతుండదని చెప్పారు. 'మీరు కుటుంబ సభ్యులకు గౌరవం ఇవ్వకపోతే బయట సత్సంబంధాలు కొనసాగించలేరు. నిత్య జీవితంలో మీరు అబద్దాలు చెబుతూ పోతుంటే రాజకీయాల్లోనూ అబద్దాలు అలవాటుగా మారుతాయి' అని రాహుల్ అన్నారు. రాయబరేలి వెళ్లనప్పుడు తాను, ప్రియాంక అక్కడ గడిపిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటామని, నానమ్మ జ్ఞాపకాలు, నాన్నకు ఇష్టమైన జిలేబీలు, ప్రియాంక తయారు చేసిన కేకులు, ఇలా ఎన్నో మధుర జ్ఞాపకాలు మా కళ్ల ముందు మెదులుతుంటాయని రాహుల్ చెప్పారు. ఇవన్నీ నిన్నే జరిగినట్టు అనిపిస్తుంటుందన్నారు.

# ముప్పు ముంగిట కడెం ప్రాజెక్ట్..

### వరుస సంఘటనలు జరుగుతున్నా మరమ్మత్తులకు నోచుకోలేని వైనం




హైదరాబాద్,మే18 (ప్రజా మంటలు): కడెం ప్రాజెక్ట్‌ను వానకాలం టెన్షన్ వెంటాడుతోంది. జులై మాసం వచ్చిందంటేనే చాలు తొలకరి పలకరించింది మొదలు.. రెండు రోజుల వానలకే నిండుకుండలా మారి ముచ్చటగా మూడో వర్షానికి వరద ఉప్పెనలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతోంది కడెం. వరుసగా రెండేళ్లు వరద కష్టాలను ఎదుర్కొన్న కడెం ముచ్చటగా మూడవసారి వరదలను తట్టుకునేందుకు సిద్ధమవుతోంది. గత రెండేళ్లుగా నిధుల లేమితో కొట్టా మిట్టాడుతూ, మరమ్మత్తులకు నోచుకోలేక వరదల్లో మునుగుతూ తేలుతూ ప్రయాణం సాగించింది కడెం ప్రాజెక్ట్. ఈసారి మాత్రం అలాంటి పరిస్థితులను బలంగా ఎదుర్కొంటానంటోంది. తెలంగాణలో కొత్త ప్రభుత్వం రాకతో సమయానికి నిధులు విడుదలవడంతో పాత కష్టాలకు చెక్ పెట్టి మరమ్మత్తులతో కొత్త హంగులద్దుకుంటోంది కడెం ప్రాజెక్ట్. అయితే మరమ్మత్తు పనులు నత్తనడకన సాగుతున్నాయి. వర్షకాలం ప్రారంభకంటే ముందే మరమత్తులు పూర్తి కాకుంటే మళ్లీ పాతకథ పునరావృతం కావడం పక్కా అన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మరి ఈసారైన జులై టెన్షన్.. కడెం ప్రాజెక్ట్ గట్టెక్కగలుగుతుందా..? తొలి వరద ముప్పును ఈసారి తట్టుకోగలుతుందా. ప్రస్తుత కడెం పరిస్థితేంటి.? కడెం ప్రాజెక్ట్.. నిర్మల్ జిల్లా పెద్దూరు మండలంలో కడెం నదిపై నిర్మితమైన పురాతన ప్రాజెక్ట్. 1949లో 9 గేట్లతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టగా పదేళ్ల పాటు అత్యదిక కాలం నిర్మాణమై.. 1958లో వినియోగం లోకి వచ్చింది. అయితే వినియోగంలోకి వచ్చిన ఏడాదిలోనే డిజైన్ డిశ్చార్జిని మించి వరద ప్రాజెక్ట్ ను ముంచెత్తడటంతో ఉన్న 9 గేట్లకు అదనంగా మరో 9 గేట్లు అమర్చాలన్న ఆనాటి నిపుణుల సూచించారు. దీంతో 18 గేట్లతో నిర్మాణం పూర్తి చేసుకుని 1969లో పూర్తిస్థాయిలో సాగుకు అందుబాటులోకి వచ్చింది కడెం ప్రాజెక్ట్. అయితే 2022 లో భారీగా పోటెత్తిన వరదతో ప్రమాదంలో పడింది. జూలై 13 న వచ్చిన వరదలతో ఎక్కడ కొట్టుకు పోతుందో అన్న భయాన్ని కలిగించింది. ప్రాజెక్టు డిశ్చార్జ్ సామర్థ్యం 3 లక్షల క్యూసెక్కులు ఉండగా.. ఏకంగా 6 లక్షల క్యూసెక్కుల వరద ముంచెత్తడంతో ప్రాజెక్ట్ ప్రమాదపుటంచుల్లోకి చేరింది. ప్రకృతి పుణ్యాన ఏదోలా బయటపడింది. అయితే ప్రాజెక్ట్ ను కాపాడాల్సిన అధికారులు చేతులెత్తేయడం.. గత ప్రభుత్వం మరమ్మత్తులకు నిధులు విడుదల చేయకపోవడంతో వరుసగా రెండవ సారి కూడా ప్రమాదంలో పడింది. ఈ నేపథ్యంలో 65 ఏళ్లు దాటిన కడెం ప్రాజెక్టు భద్రమా..? కాదా? అనే అంశంపై అధ్యయనం చేసేందుకు రంగంలోకి దిగింది కేంద్ర డ్యాం సేఫ్టీ నిపుణుల కమిటీ. కడెం ప్రాజెక్టు ప్రధాన స్పిల్ వేను పునర్నిర్మించాలని సూచించింది. డ్యాం 18 వరదగేట్లను, కాలువ పరిస్థితులను, ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో, గేట్ల కౌంటర్ వెయిట్లు, రూఫ్స్, అదనపు స్పిల్‌వే సామర్థ్యం, గేట్ల విడుదల రూపకల్పన, లోడ్ డిశ్చార్జ్ లను క్షుణ్ణంగా పరిశీలించిన కమిటి కొత్త స్పిల్‌వే నిర్మాణం పక్కా చేపట్టాలని సూచించింది. అయితే ప్రభుత్వం మారడం తో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కడెం ప్రాజెక్ట్ పై ప్రత్యేక దృష్టి పెట్టింది. గత రెండేళ్ల అనుభవాల దృష్ట్యా ప్రాజెక్టు 18 గేట్లను ఏకకాలంలో ఎత్తడానికి వీలుగా 5 గేట్లలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ప్రాజెక్ట్ డెడ్ స్టోరేజ్ కు చేరడంతో వేసవి కాలం సాగు కు క్రాప్ హాలీడే ప్రకటించి మరమ్మత్తులు చేపట్టింది. ప్రాజెక్టు పరివాహక ప్రాంతం అంతా దట్టమైన అడవుల్లో ఉండటంతో.. ఎగువన మూడు ప్రాంతాల్లో రెయిన్ గేజ్ స్టేషన్లు ఏర్పాటు చేసి, వాటిని ప్రాజెక్టు వద్ద ఉన్న స్కాడా కేంద్రానికి అనుసంధానం చేసింది ప్రాజెక్ట్ అధికార యంత్రాంగం. వరద సమాచారం అందుకోగానే గేట్లను ఏకకాలంలో తెరిచేందుకు సిద్దంగా 18 గేట్ల మరమ్మత్తులను వేగవంతం చేసింది. అయితే కడెం ప్రాజెక్ట్ కు అదిపెద్ద సమస్య విద్యుత్ వ్యవస్థ. కడెం ప్రాజెక్టు నిర్మించి 60 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఆనాటీ విద్యుత్ వ్యవస్థతోనే నెట్టుకొస్తోంది ప్రాజెక్ట్ యంత్రాంగం. గతంలో వైరింగ్ వ్యవస్థ పని చేయక పలుమార్లు గేట్లు ఎత్తలేని పరిస్థితి నెలకొంది. బ్రిటిష్ కాలం నాటి వైరింగ్, ప్యానెల్ బోర్డ్స్, లైటింగ్ వ్యవస్థలతో తరచూ ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రాజెక్ట్ సిబ్బంది చెపుతోంది. వాటి స్థానాల్లో కొత్త వైరింగ్, ప్యానెల్ బోర్డ్స్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు సిబ్బంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 18 వరద గేట్లు ఉండగా, వీటిని అపరేట్ చేసేందుకు 450 కిలోవాట్ సామర్థ్యం ఉన్న ట్రాన్స్ఫార్మర్ కావాలి.. కానీ ప్రాజెక్ట్ కి 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్ మాత్రమే ఉండటం.. అది కూడా గ్రామానికి లింకు ఉండడంతో తరచూ కరెంట్ సమస్య తలెత్తుతోంది. దీంతో విద్యుత్ వ్యవస్థ పై ప్రత్యేకంగా అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు నిపుణులు. తాజాగా రేవంత్ సర్కార్ కడెం ప్రాజెక్ట్ ను వరదల నుండి కాపాడుకుందేకు.. వరదలకు దెబ్బతిన్న ప్రాజెక్ట్ మరమ్మతులకు రూ. 5.46 కోట్ల నిధులు విడుదల చేసింది. అయితే పనులు దక్కించుకున్న కంపెనీ మాత్రం మందకొడిగా పనులు సాగిస్తుండటం మరోసారి వానకాలం కష్టాలను మోసుకొచ్చేలా కనిపిస్తోంది. అయితే ప్రాజెక్ట్ పై ఉన్న 18 గేట్లలలో 9 ఇండియన్ గేట్లలో ఏడు ఇండియన్ గేట్లకు రూలర్స్ అమర్చారు.. మరో రెండు గేట్లకు అమర్చాల్సి ఉంది. మొత్తం 18 వరద గేట్లలలో ఇప్పటి వరకు 11 వరద గేట్లకు రబ్బర్ సీల్స్ అమర్చారు. 9 జర్మనీ గేట్లలో 7 గేట్లకు గేర్ బాక్సు అమర్చారు. మరో రెండింటికి అమర్చాల్సి ఉంది. మరో రెండు జర్మన్ మోడల్ వరద గేట్లకు కౌంటర్ వెయిట్లు, వైర్ రోప్స్ అమర్చాల్సి ఉంది. 9 జర్మనీ గేట్లలలో 7 గేట్లకు బ్రేక్ లైనర్స్ అమర్చగా.. మరో రెండు గేట్లకు అమర్చాల్సి ఉంది. మరో నాలుగు వరద గేట్లకు కొత్త మోటార్లు బిగించాల్సి ఉంది. వైరింగ్, ప్యానెల్ బోర్డ్స్, స్టార్టర్స్, ఎలక్ట్రికల్ పనులు ఇంకా పూర్తి కాలేదు. దీంతో జూన్ రెండో వారం లోగా ఈ పనులన్నీ పూర్తవుతేనే మరోసారి వరద ముంపు నుండి గెలిచి నిలిచే అవకాశం ఉంది. లేదంటే ముచ్చటగా మూడవసారి కూడా కడెంకు వరద కష్టాలు తప్పవు.. దిగువ ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకు కరువవక తప్పదంటున్నారు నిపుణులు. ప్రస్తుతానికి సివిల్ వర్క్ లో భాగంగా స్పిల్వే పనులు వేగంగా కొనసాగుతుండగా ఎలక్ట్రిక్ పనులు మరింత వేగం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన



సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. దీంతో నగరం తడిసిముద్దయ్యింది. భారీ వర్షం కురవడంతో నగరంలోని లోతట్టు ప్రాంతాలన్నీ కూడా పూర్తిగా జలమయమయ్యాయి. నాలాలు వరద నీటితో పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపైకి వరద నీరు భారీగా వచ్చి చేరింది. పలు చోట్లా వాహనాలు నీటమునిగాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. సంబంధింత విభాగాల సిబ్బంది రంగంలోకి దిగి పరిస్థితులు చక్కబెడుతున్నాయి. కాగా, నగరంలోని వనస్థలిపురం, ఎల్బీనగర్, దిల్ సుఖ్ నగర్, నాంపల్లి, ఉప్పల్, ఖైరతాదాబాద్, ఓల్డ్ సిటీ, పంజాగుట్టా, మెహిదీపట్నం, మాదాపూర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తోపాటు తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. పలు చోట్లా భారీ వర్షం కురవడంతో వరద నీరు రోడ్లపైకి వచ్చి చేరింది. దీంతో ట్రాఫిక్ భారీగా జామ్ అయ్యింది. రంగంలోకి దిగిన ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్నారు. ఇటు లోతట్టు ప్రాంతాలన్నీ కూడా పూర్తి గా జలమయమయ్యాయి. నాలాలు పొంగిపొర్లుతున్నాయి. పలు చోట్లా చెట్లు విరిగిపడి రోడ్లపై పడినట్లు తెలుస్తోంది. పలు చోట్లా రోడ్లు వరద నీటితో చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా వరద నీరు ప్రవహిస్తుంది. ఇంకొన్ని చోట్లా వాహనాలు నీటమునిగాయి. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కూడా వర్షం కురిసినట్లు తెలుస్తోంది. మరికొన్ని చోట్లా భారీ వర్షం కురిసినట్లు సమాచారం అందుతోంది. వర్షం భారీగా పడడంతో పలువురు రైతులు పంటనష్టపోయినట్లు తెలుస్తోంది. అయితే, రాష్ట్రంలో వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ సూచించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ కు దగ్గరగా ఉన్న వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి తోపాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. మరికొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి వర్షాలు కురుస్తాయని, నాలుగు ఐదు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొన్న విషయం విధితమే. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది, అది మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశముందని, ఈ నేపథ్యంలోనే ఈనెల 23 వరకు తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. ఏపీలోని పలు జిల్లాల్లో, అదేవిదంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. పిడుగులు పడే అవకాశముందని కూడా పేర్కొన్నది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సంబంధిత అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. శుక్రవారం కూడా హైదరాబాద్ తోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. ఈ క్రమంలో పిడుగుపాటుకు గురై రాష్ట్రంలో పలువురు వ్యక్తులు మృతిచెందిన విషయం తెలిసిందే. మరోవైపు రానున్న 5 రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తోన్న సంగతి తెలిసిందే. మే 23వ తేదీ వరకు కూడా తెలంగాణ, ఏపీలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 22న నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించింది. సముద్రమట్టానికి 3.1 కి.మీ. ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. తమిళనాడులోని ఉత్తర ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ అండమాన్ సముద్రంలో నైరుతీ రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. బంగాళాఖాతంలో ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతీ రుతుపవనాలు విస్తరించ నున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. తెలుగు రాష్ట్రాల్లో సూర్యతాపం తగ్గింది. అడపాదడపా అకాల వర్షాలతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది. ఃాయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్‌గడ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది.వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి. గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమిటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది. యరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్‌గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాలు:- గద్వాల్ జిల్లా, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, జనగామ, భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి శుక్రవారం వర్షాలు కురిసిన ప్రాంతాలు:- నాగర్ కర్నూలు, జయశంకర్, సిద్ధిపేట, ఆసిఫాబాద్, గద్వాల్, కరీంనగర్, భూపాలపల్లి, హనుమకొండలో జోరు వానలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా 1.71 సెంటీమీటర్ల వర్షపాతం పడినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు నమోదు అవ్వగా... కనిష్ట ఉష్ణగ్రత మెదక్‌లో 21.3 డిగ్రీలు రిజిస్టర్ అయింది. ఇదే వాతావరణం మరో రెండు మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

# తైవాన్ పార్లమెంట్‌లో ముష్టియుద్ధం..

### యుద్ధం భూమిని తలపించిన పార్లమెంట్ - ముష్టియుద్ధం చేసుకున్న ఎంపీలు

తైవాన్,మే18 (ప్రజా మంటలు):
ప్రజల కోసం పార్లమెంట్‌లో సమావేశం అయ్యే ప్రతినిధులు తమ హోదాను మరచి పరస్పర దాడులు చేసుకున్నారు. ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూ ముష్టిఘాతాలు విసురుకున్నారు. ఒకరికొకరు తన్నుకున్నారు. దీంతో పార్లమెంట్ రణరంగాన్ని తలపించింది. ఈ ఘటన తైవాన్ పార్లమెంట్‌లో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. ఎంపీలు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి గందరగోళం సృష్టించారు. ప్రభుత్వ చర్యలను పర్యవేక్షించే చట్ట సభ్యులకు అధికారాలు ఇచ్చేందుకు సంబంధించిన ప్రతిపాదనపై చర్చ సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రస్తుతం ఈ దాడి చర్చనీయాంశంగా మారింది. ఎంపీలు ఫైళ్లు దొంగిలించి పార్లమెంటు బయటకు పరుగులు పెడుతున్న వీడియోలతోపాటు సభలో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న వీడియోలు కూడా వైరల్ అయ్యాయి. 2024 జనవరిలో జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (%ఖ్రా%) పార్టీ విజయం సాధించింది. లైచింగ్ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే కోల్పోయిన డీపీపీ మెజార్టీ లైచింగ్ పార్లమెంట్ లో బలనిరూపణ చేసుకోవాల్సి ఉంది. దీంతో రాజ్యాంగ విరుద్ధమైన అధికార దుర్వినియోగం అనే బిల్లును డీపీపీ ప్రభుత్వం పార్లమెంట్ ముందుకు తెచ్చింది. %ఖమీ, ఖ్రా% సభ్యులు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించింది. పార్లమెంట్‌లో తప్పుడు ప్రకటనలు చేసినట్లు భావించే అధికారులను నేరంగా పరిగణించే వివాదాస్పద బిల్లుతో సహా ప్రభుత్వంపై పార్లమెంటుకు ఎక్కువ పరిశీలన అధికారాలు ఇవ్వాలని ప్రతిపక్షం కోరుతోంది.

## రాహుల్‌గాంధీ "చైనా రాజ్యాంగాన్ని" ప్రదర్శిస్తున్నాడు

### రెడ్‌బుక్‌పై అస్సాం సీఎం కీలక వ్యాఖ్యలు

అస్సాం,మే18(ప్రజా మంటలు):
అస్సాం సీఎం, బీజేపీ నేత హిమంత బిశ్వ శర్మ మరోసారి రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. ఇటీవల ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధీ ఎరుపు రంగు రాజ్యాంగాన్ని ప్రదర్శిస్తున్నారు. దీనిపై హిమంత శర్మ మాట్లాడుతూ.. ఆయన ఎన్నికల ర్యాలీల్లో చైనా రాజ్యాంగాన్ని ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. "భారత రాజ్యాంగం యొక్క ఒరిజినల్ కాపీ నీలి రంగులో ఉంది. నిజమైన చైనా రాజ్యాంగానికి ఎరుపు రంగు ఉంటుంది. రాహుల్ చైనా రాజ్యాంగాన్ని కలిగి ఉన్నాడా..? మేము ధ్రువీకరించాల్సి ఉంటుంది" అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశాడు."రాహుల్ గాంధీ తన సమావేశాలకు హాజరవుతున్న సమయంలో చైనా రాజ్యాంగాన్ని ప్రదర్శిస్తున్నాడు, మన రాజ్యాంగం బ్లూ కలర్‌లో ఉంటుంది, రాజ్యాంగ నిర్దేశిక సూత్రాల్లో యూనిఫాం సివిల్ కోడ్(యూసీఏ) ఉంది. దానిని అమలు చేయడం మన పవిత్ర విధి. అయితే రాహుల్ గాంధీ దీనిని వ్యతిరేకిస్తున్నాడు. అందకే ఆయ చేతిలో ఉన్న రాజ్యాంగం తప్పనిసరిగా చైనాదే అని అనుకుంటున్నాను" అని ట్వీట్ చేశారు. ఇదిలా ఉంటే బద్రుద్దీన్ అజ్మల్ నేతృత్వంలోని ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్) పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఒకరు హిమంత బిశ్వ శర్మ ధరించిన ఎరుపు కండువాను ఎత్తి చూపారు. రాజ్యాంగానికి రంగు లేదని, సీఎం ఎరుపు రంగు ఖండువా ధరిస్తారు, అది కూడా చైనాదేనా, ఇది సరైంది కాదు అని ఎమ్మెల్యే హాఫీజ్ రఫీకుల్ ఇస్లాం అన్నారు. రాజ్యాంగంలో అనేక రంగులు ఉన్నాయి, కానీ లోపల ఉన్న విషయాలు ఒకేలా ఉంటాయని, మనం రంగును చదవం, లోపల ఉన్నదాన్ని మాత్రమే చదువుతాం, రంగు ఏ ప్రయోజనాన్ని ఇవ్వదు అని కాంగ్రెస్ ఎమ్మెల్యే రషీద్ మోండల్ అన్నారు.

## కేయూ వీసీ రమేశ్‌పై

### విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశం

హైదరాబాద్,మే18(ప్రజా మంటలు):
కాకతీయ యూనివర్సిటీ వీసీ తాటికొండ రమేశ్‌పై విజిలెన్స్ విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. వర్సిటీలోని భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోకుండా కబ్జాదారులకు సహకరిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు నిధుల దుర్వినియోగం, పీహెచ్‌డీ అడ్మిషన్ల ప్రక్రియ, పార్ట్‌టైం లెక్చరర్ల నియామకంలోనూ అక్రమాలు జరిగినట్టు ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం చర్యలకు సిద్ధమైంది. ఇప్పటికే అక్రమాలపై ఉద్యోగ, విద్యార్థి సంఘాలు తెలంగాణ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. గతంలో విద్యార్థి సంఘాల వీసీ ఛాంబర్‌లో నిరసనలకు దిగారు. పీహెచ్‌డీ సీట్ల కేటాయింపులో అక్రమాలు జరిగట్లు వీసీపై ఆరోపణలు వచ్చాయి. వీసీపై ఫిర్యాదుల వర్షం వెల్లువెత్తడంతో తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటశం విచారణకు ఆదేశించారు.

# యూపీఎస్సీ పరీక్షలు రాసే వారికి రూ. 3 వేలు

### మణిపూర్ ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం



మణిపూర్,మే18(ప్రజా మంటలు):
అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు అరుదైన ఆదేశాలు జారీ చేసింది. మణిపూర్ వెలుపల యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షకు హాజరయ్యే వారికి రోజుకు మూడు వేలు ఇవ్వాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే ఉత్తర్వులు కూడా జారీ చేసింది. జూన్ 16న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష జరగనుంది. మణిపూర్ అల్లర్లు, హింసాత్మక ఘటనలతో అట్టుడిగిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ నేపథ్యంలోనే మణిపూర్ వెలుపల పరీక్షా కేంద్రాలను మార్చాలని, రవాణా సౌకర్యం కల్పించాలంటూ 140 మంది అభ్యర్థులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. మణిపూర్ లోని కొండ ప్రాంతాల జిల్లాల అభ్యర్థులు కోరిన ఇంఫాల్ పరీక్షా కేంద్రాన్ని మార్చడానికి అనుమతి ఇస్తామని మార్చి 29 ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. అలాగే వారికి ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు ఖర్చుల కోసం రోజుకు రూ.1500 అందించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇదిలా ఉంటే మణిపూర్ వెలుపల పరీక్ష కేంద్రాలు ఎంచుకున్న వారితో పాటు మార్చుకున్న అభ్యర్థుల పిటిషన్లపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్దీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. అభ్యర్థులకు రవాణా ఏర్పాట్లు చేయాలంటూ హై కోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు చేయడానికి వీలు కాదని తెలిపింది. ఈ నేపథ్యంలోనే హైకోర్టు సూచించిన రోజు వారీ భత్యాన్ని 1,500 నుంచి రూ. 3000 లకు పెంచింది. ఇందు కోసం అభ్యర్థులు వారి చిరునామా పరిధిలోని నోడల్ అధికారిని సంప్రదించాలని పేర్కొంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను కూడా సుప్రీం కోర్టు జారీ చేసింది.

# టీఎస్ఎస్పీడీసీఎల్ ఇక నుంచి టీజీఎస్పీడీసీఎల్

### చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ



హైదరాబాద్,మే18(ప్రజా మంటలు):
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం దశాబ్దాలుగా సాగుతున్న ఉద్యమ ఆకాంక్షలను రాష్ట్ర నామకరణం ప్రతిబింబించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. విధాన పత్రాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, నోటిఫికేషన్‌లు, సర్క్యులర్‌లు, నివేదికలు , ఇతర కమ్యూనికేషన్ మెటీరియల్‌లతో సహా అన్ని అధికారిక పత్రాలు ప్రస్తుతం ప్రభుత్వ నిర్ణయాల యొక్క అన్ని అధికారిక కమ్యూనికేషన్‌లలో టీఎస్ కి బదులుగా టీజీ నామకరణాన్ని ఉపయోగిస్తాయి. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర సంస్థలు, స్వయంప్రతిపత్త సంస్థలు , ఇతర ప్రభుత్వ సంస్థలకు తెలంగాణ నామకరణం తక్షణమే టీఎస్ స్థానంలో రాష్ట్ర అధికారిక ప్రాతినిధ్యంగా టీజీ ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం శాఖలకు పంపిన మెమోలో, తక్షణమే అమలులోకి వచ్చేలా టీజీని రాష్ట్ర స్థాయిలో అధికారిక సంక్షిప్తీకరణగా స్వీకరించినట్లు ఆమె తెలిపారు. తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం రెండవ ఉద్యమం ప్రారంభమైన ఆకాంక్షలను సముచితంగా ప్రతిబింబిస్తున్నందున, రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నామకరణంగా ఉపయోగించిన టిఎస్‌ని భర్తీ చేయాలని సంబంధిత అన్ని శాఖలను కోరింది. ఈ నేపథ్యంలోనే.. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో టీఎస్ స్థానంలో టీజీ పేరుతో లోగో మార్చింది ఎస్పీడీసీఎల్. అయితే.. భవిష్యత్ అవసరాలన్నింటికీ కమ్యూనికేషన్ ప్రామాణీకరణ ఉంటుందని, అధికారిక కమ్యూనికేషన్లన్నింటికీ రాష్ట్రాన్ని సూచించే టీజీని ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చీఫ్ సెక్రటరీ శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో తెలిపారు. ఇప్పటికే ఉన్న స్టేషనరీ, పాత టీఎస్ నామకరణం ఉన్న ప్రింటెడ్ మెటీరియల్‌ను పరిశీలించాలని శాఖలను కోరారు. అధికారిక పత్రాల నుండి టీఎస్ యొక్క కాలపరిమితి భర్తీకి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని మరియు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి అధికారిక హోదా మరియు కమ్యూనికేషన్ మోడ్‌గా అప్డేట్ చేయబడిన టీజీతో ఓవర్ ప్రింటింగ్‌తో భర్తీ చేయాలని వారిని ఆదేశించారు.




# వనస్థలిపురం వద్ద రోడ్డుపై నిలిచిన నీరు

### భారీ వర్షంతో చెరువును తలపించిన రహదారి

హైదరాబాద్ (ప్రజా మంటలు):
హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. నగరంలోని మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, నిజాంపేట్, ప్రగతినగర్, మేడ్చల్, కండ్లకోయ, దుండిగల్, గండిమైసమ్మ, ఎల్బీనగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. హైదరాబాద్‌లో గంటకు 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది. వనస్థలిపురం చింతలకుంట వద్ద జాతీయరహదారిపై భారీగా వరదనీరు చేరడంతో చెరువును తలపించింది. దీంతో పనామా- ఎల్బీనగర్ మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయ మేర్పడింది. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు వాహనాలు నెమ్మదిగా కదిలాయి.

# సీసాల్లో డీజిల్, పెట్రలో అమ్మవద్దు

### బంకు యజమానులకు ఇసి కీలక ఆదేశాలు

అమరావతి,మే18 (ప్రజా మంటలు):
ఏపీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని పెట్రోలు బంకుల నిర్వాహకులకు ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. సాధారణ ఎన్నికల నియామవళి ప్రకారం కంటెయినర్లు, సీసాల్లో పెట్రోలు, డీజిల్ నింపవద్దని సూచించింది. ఓట్ల లెక్కింపు తదుపరి చర్యలు పూర్తయ్యే వరకు వాహనాలకు మాత్రమే ఇంధనం నింపాలని ఆదేశించింది. పౌరసరఫరాలశాఖ ద్వారా రాష్ట్రంలోని పెట్రోల్, డీజిల్ బంకు యజమానులకు నోటీసులు అందాయి. అందులోని నిబంధనలు ఉల్లంఘిస్తే బంకు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈసీ, పౌరసరఫరాలశాఖ ఆదేశాలను యజమానులందరూ తప్పనిసరిగా పాటించాలని డీలర్ల సమాఖ్య అధ్యక్షులు రావి గోపాలకృష్ణ కోరారు.

# అటవీ అధికారుల వల్లనే సమస్యలు

### కలప దొంగలకు వత్తాసుగా ఉన్నారన్న కోవా లక్ష్మి

ఆసిఫాబాద్,మే18 (ప్రజా మంటలు):
అటవీశాఖ అధికారులపై ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవాలక్ష్మి సీరియస్ అయ్యారు. అక్రమ ఇసుక, కలప తరలింపునకు కొందరు అటవీ అధికారులు సహకరిస్తున్నారని మండిపడ్డారు. రైతులపై దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఫారెస్టు అధికారులే అసలు దొంగలు అని విమర్శించారు.కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో శనివారం జడ్పీ సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సమావేశానికి డీఎఫ్‌వో నీరజ్‌కుమార్ గైర్హాజరయ్యారు. ఆయనకు బదులుగా కాగజ్‌నగర్ ఇన్‌ఛార్జి ఎఫ్‌డీవో అప్పలకొండ హాజరయ్యారు. ఈ సందర్భంగా తన పరిధిలోని గ్రామాలకు రోడ్డు, బ్రిడ్జిలకు అనుమతులు ఇవ్వకుండా అటవీ అధికారులు జాప్యం చేయడంపై కోవాలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం ఉందని తెలిసినప్పటికీ డీఎఫ్‌వో ఎందుకు హాజరుకాలేదని.. తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. డీఎఫ్‌వోను సరెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పట్టించుకోకుండా బీట్ అధికారులు గ్రామాల్లో ఎలా తిరుగుతారో చూస్తామని అన్నారు. ఆదివాసీలు తిరగబడతారు జాగ్రత్త అని హెచ్చరించారు.

# సన్న బియ్యం టెండర్లలో కుంభకోణం

### అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు

### బిఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు

వరంగల్,మే18 (ప్రజా మంటలు):
బియ్యం టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ టెండర్లలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు.అధికార కాంగ్రెస్ నేతలు చేతి వాటంతో టెండర్లు నిర్వహిస్తున్నారని విమర్శించారు. శనివారం బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై సుదర్శన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.
సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వాటా పేరుతో మిల్లర్లను దోపిడీ చేస్తున్నారని.. ఇందులో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ప్రభుత్వ హాస్టళ్లకు సన్న బియ్యం టెండర్లలో కుంభకోణం జరిగిందని చెప్పారు. ఈ ప్రభుత్వం రైస్ మిల్లర్లను వేధిస్తోందన్న ÷ర్ అయ్యారు. ఢిల్లీకి, ముఖ్యమంత్రి పేషీకి మూటలు పంపించేందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.
బహిరంగ మార్కెట్లో సన్న బియ్యం కిలో ధర 42రూపాయలు ఉందని.. కానీ 57రూపాయలు టెండర్ కోట్ చేయడంలో మతలబు ఏంటి? అని ప్రశ్నించారు. పది పైసల తేడాతో నాలుగు ప్రైవేట్ కంపెనీలు టెండర్లు దక్కించుకున్నాయని ఆరోపణలు చేశారు. ఇందులో వెయ్యికోట్ల కుంభకోణం జరిగిందని.. ఈ విషయంపై అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయకుండా మీనామేషాలు లెక్కిస్తోందని ధ్వజమెత్తారు. అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వం సంరక్షణ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తోందని పెద్ది సుదర్శన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# దాడులపై సిట్‌కు టిడిపి ఫిర్యాదు

### 30 ఘటనలకు సంబంధించిన వివరాలు అందచేత

అమరావతి,మే18(ప్రజా మంటలు):
తిరుపతి, తాడిపత్రి, అనంతపురం, పల్నాడు ప్రాంతాల్లో జరిగిన దాడులపై సిట్ ఉన్నత అధికారులకు తెలుగుదేశం పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. దాడులకు సంబంధించి వివరాలను సాక్షాధారాలతో సిట్ అధికారులకు అందజేసినట్లు టీడీపీ సీనియర్ నేత వర్లరామయ్య తెలిపారు. మొత్తం 30 ఘటనలకు సంబంధించిన వివరాలు తమ రిప్రజెంటేషన్‌లో పొందుపరిచామని చెప్పారు. తప్పు చేసిన వారు ఎంతటివారినైనా వదిలే ప్రసక్తి లేదన్న సిట్ అధికారి వినీత్ బ్రిజల్ చెప్పారని అన్నారు. చాలాకాలం తర్వాత స్వేచ్ఛగా డీజీపీ కార్యాలయానికి వచ్చామని చెప్పారు. ఇప్పటివరకు డీజీపీ కార్యాలయం వైసీపీ కార్యాలయం అనే భావన ఉండేదన్నారు. వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు అల్లర్లకు కారకులైన వారిపై చర్యలు తీసుకుని వైసీపీ నాయకులు పేరు మోసిన దొంగల ముఠా అని విమర్శించారు. వైసీపీ నాయకులు ఎవరైతే అరాచకాలు చేశారో వారు రాష్ట్రం దాటి పారిపోయారని వర్ల రామయ్య ఆరోపించారు.

# పార్టీ ఎంపీపై దాడి జరిగితే కేజ్రీవాల్ స్పందించకపోవడమా?

### ముఖ్యమంత్రి స్పందించకపోవడం షాక్‌కు గురిచేసింది

### కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

### సీఎం ఇంట్లో ఎంపీలకు రక్షణ కరువు

### మరీ సామాన్యుల పరిస్థితి ఊహించలేం: ప్రహ్లాద్ జోషి

న్యూఢిల్లీ,మే18(ఆర్ఎన్ఎ):
కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఢిల్లీ ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతీమాలీవాల్ పై దాడి ఘటన విషయమై ఆమె స్పందించారు. ఈ విషయమై కేజ్రీవాల్ వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. కేజ్రీవాల్ నివాసంలో పార్టీ ఎంపీపై దాడి జరిగితే వెంటనే స్పందించాల్సిన ముఖ్యమంత్రి ఇంతవరకు స్పందించకపోవడం తనను షాక్ కు గురిచేస్తోందని ఆమె అన్నారు. మహిళా కమిషన్ కు చైర్ పర్సన్ గా పనిచేసిన ఆమెకు అలాంటి పరిస్థితి ఎదురవడం దారణమన్నారు. ఆ ఘటనపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అయితే, యూపీ పర్యటనలో ఆయన వెంట నిందితుడు ఉన్నట్లు తనకు తెలిసిందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా సదరు ఎంపీ ఫిర్యాదు చేయడానికి రోజుల సమయం పట్టిందంటే ఆమెపై ఒత్తడి ఉందని తనకు అనిపిస్తున్నదని ఆమె అన్నారు. అదేవిధంగా ఇటు ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ నాయకురాలు షాజియా ఇల్మి కూడా స్పందించారు. స్వాతి మాలీవాల్ పై దాడి నేపథ్యంలో స్పందిస్తూ పలు ఆరోపణలు చేశారు. ఆ పార్టీలో కొట్టడం సర్వసాధారణమని, అయితే, తనకు కూడా గతంలో అలాంటి అనుభవాలు ఎదురయ్యాయని పేర్కొన్నారు. ' స్వాతిపై దాడి జరిగింది. ఆ పార్టీలో కొట్టడం మామూలే. యోగేంద్ర యాదవ్, ప్రశాంత్ కుమార్ లాంటివాళ్లను బౌన్సర్లతో గెంటేశారు. అయితే, ఈసారి హద్దులు దాటారు. పీఏతో ఓ మహిళను కొట్టించడం సబబేనా? ఇంత జరిగినంకా కేజ్రీవాల్ సీఎంగా కొనసాగడం సరికాదు. వెంటనే ఆయన క్షమాపలు చెబుతూ ఆ పదవికి రాజీనామా చేయాలి' అంటూ షాజియా ఇల్మి డిమాండ్ చేశారు. అయితే, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతి మాలీవాల్ పై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నటువంటి బిభవ్ కుమార్ విచారణకు గైర్హాహాజరు కావడంతో ఆయనకు నోటీసులిచ్చేందుకు ఎన్ సీడబ్ల్యూ బృందం పోలీసులతో కలిసి బిభవ్ కుమార్ ఇంటికి వెళ్లినట్లు కమిషన్ చైర్ పర్సన్ వెల్లడించారు. అయితే, ఆ ఇంట్లోని వ్యక్తులెవరూ కూడా ఆ నోటీసులను తీసుకునేందుకు నిరాకరించారని, దీంతో ఆ ఇంటి ద్వారానికి నోటీసులు అతికించారని పేర్కొన్నారు. అయితే, విచారణ శనివారం చేపడతామని ఆమె పేర్కొన్న విషయం తెలిసిందే. కాగా, మాలీవాల్ పై దాడి కేసు విషయమై ఢిల్లీ పోలీసులు ఘటన చోటు చేసుకున్న సీఎం కేజ్రీవాల్ ఇంటికి శుక్రవారం సాయంత్రం వెళ్లారు. అనంతరం ఇంట్లో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను సేకరించారు. పలువురు భద్రతా సిబ్బంది వాంగ్మాలూలను రికార్డు చేసుకున్నారు. పోలీసులు వారి వెంట ఎంపీ స్వాతి మాలీవాల్ ను కూడా తీసుకెళ్లారు.దాటి ఘటనకు సంబంధించి పున:సృష్టి చేసేందుకు పోలీసులు తమ వెంట మాలీవాల్ ను కేజ్రీవాల్ ఇంటికి తీసుకెళ్లారు. అదేవిధంగా ఆధారాలు సేకరించేందుకు ఫోరెన్సిక్ సిబ్బందిని కూడా తీసుకెళ్లారు. మరోవైపు ఇంకో పోలీస్ బృందం బిభవ్ కుమార్



విచారించేందుకు అతని ఇంటికి కూడా వెళ్లిందని ఓ అధికారి పేర్కొన్న విషయం తెలిసిందే. ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్‌పై ఢిల్లీ ముఖ్యమంత్రి ఇంటిలో దాడి కేసు దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కొట్టారని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతి మలివాల్ ఇటీవల ఆరోపించారు. కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్ కుమార్‌ను ఇప్పటికే ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తీవ్రంగా ఖండించారు. అదే సమయంలో, అతను భారతదేశ కూటమిపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రతిపక్షాల కూటమి ఇప్పటికీ ప్రధాని అభ్యర్థిని ఎందుకు ముందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. శనివారం పాట్నాలో



నిర్వహించిన మీడియా సమావేశంలో స్వాతి మలివాల్ గురించి ప్రహ్లాద్ జోషిని అడిగినప్పుడు, 'ఈ సంఘటన అత్యంత ఖండించదగినది. ప్రతిపక్ష పార్టీల రాజ్యసభ ఎంపీల పరిస్థితి ఏమవుతుందో ఊహించలేమన్నారు. అది కూడా ముఖ్యమంత్రి ఇంట్లో.' ఇలాంటి హేయమైన చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు ప్రహ్లాద్ జోషి. ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్ రెండు రోజుల క్రితం ఢిల్లీ పోలీసులకు ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. మే 13న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఇంట్లో బిభవ్ కుమార్ తనను కొట్టాడని ఆరోపించారు. నేలపై కొట్టడం, విసిరేయడం, ఛాతీ, పొట్టపై తన్నడం వంటి ఘటనలు కూడా జరిగాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ ఇంట్లోని సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు సేకరించారు. బిభవ్ కుమార్ కూడా స్వాతి మలివాల్‌పై కౌంటర్ ఫిర్యాదు చేశారు. స్వాతి మలివాల్ అనుమతి లేకుండా కేజ్రీవాల్ ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించారని ఆయన ఆరోపించారు. ఇదిలావుంటే, స్వాతి మలివాల్‌పై దాడి చేసిన కేసులో అరెస్టయిన బిభవ్ కుమార్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ఢిల్లీలోని తీస్ హజారీ కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిభవ్ కుమార్‌ను ఇప్పటికే అరెస్టు చేసినట్లు చెప్పారు. సాయంత్రం 4:15 గంటలకు అరెస్టు చేశారు. నిందితుడిని ఇప్పటికే అరెస్టు చేశామని, అందువల్ల దానిని వినడానికి ఎటువంటి సమర్థన లేదని కోర్టు పేర్కొంది.

## వ్యవ "సాయం" చేస్తా నాన్న



రంగన్న ఆ ఊర్లో మంచి కష్ట పడి పనిచేసే వ్యవసాయ దారుడు.అతను పెద్దగా చదువుకోక పోయినా తన తల్లదండ్రులు ఇచ్చిన వ్యవసాయ భూమిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా అందులో పంటలు పండించడం దాని ద్వారా చక్కటి జీవనోపాధిని ఏర్పరుచు కున్నాడు.కానీ అతనికి ఎప్పుడూ ఒకటే ఆశ తన కొడుకు మాత్రం బాగా చదువుకొని వ్యవసాయ రంగం వైపు కాకుండా పట్టణంలో మంచి ఉద్యోగం చేసి కీవించాలనుకున్నాడు.

చదువుపై మంచి ఆసక్తి ఉన్న రంగన్న కుమారుడు మధు చదువులలో చక్కటి ప్రతిభ కనబరిచే వాడు. ఒక రోజు మధు చదువుతున్న పాఠశాలకు ఇతర దేశాల నుంచి ఒక బృందం వచ్చింది. అందులోని సభ్యులు ఆ పాఠశాల పిల్లలకు ఒక పరీక్ష నిర్వహించారు. వాటి ఫలితాలు రేపు ప్రకటించి అందులో మంచి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు కూడా ఇస్తామని, దానికి గాను పిల్లలందరూ తమ తల్లదండ్రులను కూడా తీసుకురావాలని కోరారు.

అందుకు సరే అన్న అందరు పిల్లలూ ఇంటికి వెళ్ళి రేపు మీరు తప్పని సరిగా పాఠశాలకు రావాలని పట్టుపట్టారు. దీంతో అందరితో పాటూ రంగన్న కూడా మధు వెంట వచ్చాడు. సభ ప్రారంభం అయింది నిన్నటి ఫలితాల కోసం అందరూ ఎదురు చూస్తున్నారు.ఇంతలో విదేశీ బృందం లోని ఒకరు.

నిన్నటి రాత పరీక్షలో చక్కటి ప్రతిభ కనబరిచిన మధును వారి తల్లదండ్రులతో పాటూ వచ్చి బహుమతి పొందవలసినదిగా ప్రకటించారు.

దీంతో సభ మొత్తం చప్పట్లతో మారు మ్రోగిపోయింది. బహుమతి అందుకున్న తరువాత రంగన్న మాట్లాడుతూ "నా కొడుకు ఇంట్లో కూడా బాగా చదువుతాడు.అతను బాగా చదివి పెద్ద పెద్ద మేడల్లో ఉద్యోగం చేయాలన్నది నా కోరిక "అన్నాడు. వెంటనే మైకు అందుకున్న ఆ బృందం ప్రతినిధి "మీ అబ్బాయికి వ్యవసాయ రంగం పైన మంచి అనుభవం ఉంది మీరేమో ఉద్యోగం అంటున్నారు.నిన్న మేము నిర్వహించిన పరీక్ష కూడా వ్యవసాయం పైనే"అనగానే, రంగన్నకు ఒక్కసారిగా మాటలు రాలేదు.అసలేం జరుగుతోందో కూడా అర్థం కాలేదు.

ఇక మాట్లాడటానికి సిద్ధమైన మధు "నేను చిన్నప్పటి నుండి మా నాన్న పడే కష్టం కళ్ళారా చూసాను. ఆయన అంతటి శ్రమను కూడా ఎంతో ఇష్టంగా చేసేవాడు.అందుకు కారణం అడిగితే మనం ఇలా చేస్తేనే కదా అందరికీ అన్నం దొరికేది అంటారు.అప్పటి నుండి నాకు వ్యవసాయం అంటే చాలా ఇష్టం ఏర్పడింది.సెలవు దినాలలో వారి వెంట పొలానికి వెళ్ళే వాడిని. ఇక్కడ వ్యవసాయ పుస్తకాలు కనపడినా అవి చదివే వాడిని.

ఇక మా నాన్న అన్నట్టు చదువుకొని ఉద్యోగమే చేయాల్సిన అవసరం లేదు.ఆ జ్ఞానాన్ని వ్యవసాయం పైనే దృష్టి పెడితే ఇంకా మరింత మెరుగ్గా వ్యవసాయం చేయొచ్చు కదా...",అంటూ మధు చెప్పే మాటలకు రంగన్న కళ్ళు పచ్చని వరిపంట పైన మంచు బిందువుల్లా మారిపోయాయి.మధును తీరిక సమయాల్లో తనతో పాటు పొలానికి తీసుకెళ్ళి మరిన్ని మెళుకువలు చెప్పే వాడు.

సింగంపల్లి శేష సాయి కుమార్,
రాజంపేట, 8639635907




### కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను సబ్ స్క్రయిబ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

# మోడీ వల... జనం గిలగిల !

సార్వత్రిక ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. మరో మూడు విడతల్లో ఎన్నికల ప్రహసనం ముగియ నుంది. ప్రచారంలో నేతలు పరస్పర ఆరోపణలు, నిందలు వేసుకుంటున్నారు. కానీ ఎక్కడా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ జరగడం లేదు. అధికార బిజెపి ఈ విషయంలో ముందున్నది. ఎక్కడా పెరుగుతున్న ధరల గురించి గానీ, నిరుద్యోగం, జిఎస్టీ భారం తదితర అంశాలను ప్రస్తావించడం లేదు. ప్రభుత్వరంగ సంస్థ అమ్మకాలపైనా ఇప్పుడు మాట్లాడడం లేదు. అందరినీ వంచించి, కాంగ్రెస్‌ను తిడుతూ మోడీ ద్వయం కాలక్షేప ప్రచారాలు చేస్తున్నారు. వారి ప్రచారానికి ప్రజలు ఓట్లేస్తారు. మోడీ హ్యాట్రిక్ సాధిస్తారు. కానీ మోడీ గెలిచినా..ఓడేది మాత్రం ప్రజలే అని గుర్తించాలి. ఈ క్రమంలో గతంలో స్విస్ బ్యాంక్‌లో దాచిన నల్లడబ్బు ను తెచ్చి ప్రజల అకౌంట్లలో వేస్తామని అన్నారు. ఏటా కోటి ఉద్యోగాలని అన్నారు.అలాగే ధరలను అదుపు చేస్తామని అన్నారు. అలాగే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసి, వ్యవసాయాన్ని పండగ చేస్తామని అన్నారు. ఇవేవీ అమలు కాలేదు. అడిగితే సమాధానం లేదు. అయినా ప్రజలు అడగలేక పోతున్నారు. తాజాగా మోడీ మరో ప్రకటన చేశారు. అవినీతి కేసులకు సంబంధించి ఈడీ స్వాధీనం చేసుకున్న నోట్ల కట్టలపై ప్రధాన మంత్రి మోడి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సొమ్మంతా పేదలకే పంచిపెడతా మన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కొందరు వ్యక్తులు అధికార బలంతో తమ పదవులను దుర్వినియోగం చేసి పేదల సొమ్మును దోచుకున్నారని ఆరోపించారు. ఆ డబ్బంతా తిరిగి వారికి చెందాలని కోరుకుంటున్నానన్నారు. ఇందుకోసం న్యాయబృందం సలహా కోరుతామన్నారు. చట్టపరంగా మార్పులు చేయాల్సి వస్తే దానికీ వెనుకాడబోమని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థ స్వాధీనం చేసుకున్న సొత్తును ఏం చేయాలో సలహా ఇవ్వాలని, ఇప్పటికే న్యాయవ్యవస్థను కోరామని ప్రధాని వెల్లడించారు. నిజంగా ఇంతకన్నా వంచన మరోటి ఉంటుందా..నిజానికి ఇది పట్టుబడ్డ డబ్బు. ప్రభుత్వానికి ప్రజలు రక్తం చిందించి జిఎస్టీ రూపంలో కడుతున్న డబ్బు గురించి మాట్లాడడం లేదు. మోడీ నిర్ణయాల కారణంగా నిర్మాణ రంగం కుదేలయ్యింది. హైదరాబాద్ లాంటి నగరాల్లో ఒక్క ఫ్లాట్ కొనాలంటే కోటి రూపాయలు కావాలి. దానికి 5శాతం జిఎస్టీ అంటే 5 లక్షలు కట్టాలి. స్టీలు, సిమెంట్ ధరలు ఆకాశం వైపు దూసుకుని వెళుతున్నా అడ్డుకోవడం లేదు. కందిపప్పు 175 రూపాయాలకు కిలో అయ్యింది. పెసరపప్పు 150గా ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే ధరలు దాడులు చేస్తున్నారు. అయినా ఈ విషయాలను ప్రధాని ఎక్కడా ప్రస్తావించడం లేదు. ధరలను అదుపుచేసే పనితనది కాదన్నట్లుగా పాలన సాగించారు. పదేళ్లుగా ధరలదాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. ఇలా ధరలదాడిని అరికట్టకుండా..ఇడి డబ్బులను పంచిపెడతానని కొత్తగా మభ్య పెట్టడం దారుణం కాక మరోటి కాదు. ఇవన్నీ చేయకుండానే మూడోసారి గెలుపు తమదేనని కోరుకుంటున్నారు. . 400 సీట్లు గెలుస్తామని ప్రజలే తమలో విశ్వాసం నింపారనీ.. వాళ్ల దృక్పథం తనకు తెలుసునన్నారు. 2019 ఎన్నికల నుంచే తమ కూటమికి 400 స్థానాల మెజార్టీ ఉందని చెప్పారు. ఈసారి 400 మార్క్ దాటాలని తమ నేతలకు చెప్పాం అని మోడి వివరిస్తున్నారు. ఇకపోతే సార్వత్రిక ఎన్నికల సమరం కీలక దశకు చేరుకున్న క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయన హోదాను సైతం మరిచి యాట్లాడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎస్పీతో కూడిన విపక్ష ఇండియా ఫోరం గెలిస్తే అయోధ్యలో రామమందిరాన్ని బుల్డోజర్లతో కూల్చివేస్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. గతంలో బిజెపి అగ్రనేతలు వాజ్‌పేయ్, అద్వానీలు ఇలా దిగజారి ఎప్పుడూ మాట్లాడలేదు. ఓట్ల కోసం మోడీ పడుతున్న తాపత్రాయనికి ఇది పరాకాష్టగా చూడాలి. 'ఇండియా' కూటమి విజయం సాధిస్తే అయోధ్య రాముడు మళ్లీ టెంట్‌లోకి మారతాడని ఆరోపించారు. ఇలాంటి ప్రచారాలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచించాలి. కరోనా అనంతరం ప్రజల బాధలు వర్ణనాతీతంగా ఉన్నా మోడీ పట్టించుకోవడం లేదు. మోడీ చాయ్ అమ్మిండన్న వాదనే తప్ప ఆయనకు సామాన్యుల కష్టాలు పట్టడం లేదు. పెట్రో ధరలతో దాడి చేస్తూ మోడీ సుద్దులు పలుకుతున్నారు. పెట్రో ధరలతో అన్ని రకాల ధరలు పెరిగి సామాన్యులు బతకడం భారంగా మారింది. ప్రజలు నెత్తీనోరూ మొత్తు కుంటున్నా.. మోడీ తీరులో చలనం రావడం లేదు బిజెపి అధికారంలోకి వస్తే మార్పు వస్తుందనుకుంటే పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డ చందంగా మోడీ, అమిత్ షాల ద్వయం పాలన సాగుతోంది. బిజెపిలో పెద్దరికం లేకుండా చేసి నిరంకుశ పాలనతో భారత్‌ను ఆర్థికంగా అధోగతి పాల్జేస్తున్న తీరు క్షంతవ్యం కాదు. ఇకపోతే ఏ పన్ను విధించినా అది నేరుగా ప్రజలపైనే పడుతుందని, దానివల్ల ప్రజలు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అని గుర్తించకుండా కేవలం జిఎస్టీ పరమౌషధం అన్న విధంగా ప్రచారం చేస్తూ వచ్చి ప్రజల నడ్డి విరిచారు. భారతదేశంలాంటి దేశంలో 18శాతం జిఎస్టీ అవసరమా అన్న ఆలోచన చేయడం లేదు. కేవలం 5శాతం సరిపోతుందని, అప్పుడు ఎక్కువ మంది జిఎస్టీ పరిధిలోకి వచ్చే అవకాశాలు పెరుగు తాయని, ఆర్థిక నిపుణులు మొత్తుకుంటున్నా పట్టించుకోని మోడీ సర్కార్, జిఎస్టీ గురించి చంకలు గుద్దుకుంటే సరిపోదు. అతిపెద్ద ఆర్థిక సంస్కరణ అంటున్న ప్రధాని మోడీ దివంగత ప్రధాని పివి నరసింహా రావు ఆర్థిక సంస్కరణలతో పోల్చుకోవాలి. ఆయన చేపట్టిన సంస్కరణలు ప్రజలకు ఎలా చేరగలిగాయో ఆలోచన చేయాలి. పివికి భారతరత్న ఇచ్చామని చెప్పుకోవడం కన్నా ఆయన ఆచరించిన ఆర్థిక విధానాలను అనుసరించాలి. ఇబ్బడి ముబ్బడిగా పన్నులు వసూలు చేసి ఓటుబ్యాంకు కోసం పథకాలు ప్రకటించి వాటికి ఖర్చు చేయడం మంచిది కాదు. మోడీ తన చౌకబారు విమర్శలను మానాలి. హుందాగా మాట్లాడాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో అదే చర్చ చేయాలి. ధరల అదుపునకు తీసుకోబోయే చర్యల గురించి ఎన్నికల్లో మాట్లాడాలి. ప్రజల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలి. అది జరగనంతకాలం మోడీ హ్యాట్రిక్ సాధించినా ..ప్రజలు మాత్రం జీవితంలో ఓడిపోతారని గుర్తించాలి.

## ఉచిత పథకాలపై పునరాలోచన చేయాలి

**ఉపాధిని నిర్మాణాత్మక రంగానికి జోడించాలి**

**జిఎస్టీ స్లాబులపై పునరాలోచన చేయాలి**

న్యూఢిల్లీ,మే18 (ప్రజామంటలు):
వివిధ ఉచిత పథకాలను పునరాలోచన చేయాలి. ఉపాధి హామీ వల్ల వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. వాటి కారణంగా గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థ చితికి పోయింది. పనిచేయకున్నా కూలి వస్తోందన్న ధీమాతో ఇతరత్రా కూలీలకు వెళ్లడం లేదు. దీనిని నిర్మాణాత్మక పనులకు అనుసంధానం చేయడం ద్వారా ఆస్తులను సృష్టించే పథరకంగా మార్చాలి. విద్య,వైద్య రంగాలు, కమ్యూనికేషన్, రోడ్లు రవాణా రంగం అభివృద్ధి చేసి, ప్రజలు స్వయం సమృద్ధి సాగించేలా పాలన సాగించాలన్న ఆలోచన చేయడం లేదు. వనరులను ఉపయోగించి దేశాన్ని ఆర్థికంగగా బలోపతేం చేయాలన్న సంకల్పం కానరావడం లేదు. రాష్ట్రాలు కూడా ప్రజాకర్షక పథకాలతో డబ్బుల పందేరం చేయడం ద్వారా..ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా అవుతున్నాయి. ఇలాంటి దుబారా పథకాలపై కేంద్రం అజమాయిషీలో నియంత్రణ ఉండాలి. పండగలు, పబ్బాలు, కులాలు,మతాల పేరుతో డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు చేయకుండా, కేవలం అభివృద్ధి పథకాలకు మాత్రమే ఖర్చు చేయగలగాలి. జిఎస్టీ ఆమోదించినప్పుడే వ్యక్తం అయిన అభ్యంతరాలను గమనించి పెద్దమొత్తంలో పన్నుల విధింపును భారంగా గుర్తించి ఆలోచన చేసివుంటే బాగుండేది. తొలుత వసూళ్లకు అలవాటు పడి ,ఇప్పుడు జిఎస్టీ తగ్గింపు వల్ల నష్టం వస్తోందని ప్రకటించడం కేవలం వ్యాపారధోరణి తప్ప మరోటి కాదు. ఇలాంటి నిర్ణయాలు తీసుకునేముందు నిపుణులతో చర్చించాలి. ఇలా చెబుతూ పోతే జిఎస్టీ ధరాఘాతాలపై పుస్తకాలే రాయొచ్చు. అయితే జిఎస్టీ అమలు కోసం తొందరపాటు ప్రదర్శించిన సమయంలోనే దీనిపై సవాలక్ష అనుమానాలు, అభ్యంతరాలు ఉన్నాయని విపక్షాలు గగ్గోలు పెడుతున్నా, వ్యాపారులు ఆందోళన చేస్తున్నా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా మోడీ సర్కార్ దూకుడుగా అమలు చేసింది. అనేక అంశాలపై ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేసినా అవి చెల్లుబాటు కాలేదు. జీఎస్‌టీకి అమలుకు కేంద్రం వ్యవహరిస్తున్న తీరే తమను ఆందోళనకు గురిచేస్తోందని పలు రాష్ట్రాలు చెప్పినా ఫలితం లేకుండా పోయింది.కేవలం వ్యాపార ధోరణితో తీసుకున్న నిర్ణయం తప్ప పాలనా సంస్కరణ అనడానికి లేకుండా చేశారు. నేటికీ వ్యాపారుల్లో ముఖ్యంగా చిన్న, మధ్య తరహా వర్తకులు ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదు. చివరకు చేనేత లాంటి రంగాలపైనా జిఎస్టీ వేయడం దారుణం కాక మరోటి కాదు. నోట్లరద్దు సమయంలో వ్యవహరించిన తొందరపాటునే ఇక్కడా ప్రదర్శిస్తున్నారు. దుష్పరిణామాలు వస్తున్నా సరిదిద్దుకోవడం లేదు. జిఎస్టిపై చిన్న, మధ్యతరగతి వ్యాపారులు ఆందోళనతో ఉన్నారు. అభ్యంతరాలకు అవకాశం ఇవ్వకుండా ఒకే దేశం ఒకే పన్ను విధానం అంటూ అమలులోకి తీసుకుని వచ్చాక గానీ ప్రజలకు జిఎస్టీ అంటే ఏమిటో తెలిసింది. ఏకీకృత పన్ను విధానం అమల్లోకి వచ్చిందే తప్ప ఆర్థిక సంస్కరణలు అనడానికి వీల్లేకుండా చేసింది. ఇలాంటి పాలకులు చేస్తున్న విన్యాసాలకు ప్రజలు బలవుతున్నారు. కరోనా తరవాత ప్రజలు ఆర్థికంగా కుంగిపోయారు. చేయడానికి పనులు లేక బతుకీడుస్తున్నారు. చాయ్ అమ్మిన వారికి సామాన్యుల కష్టాలు తెలుస్తాయని అంటారు. కానీ డబ్బున్న వాడికి ఊడిగం ఎలా చేయాలో మన నేతలు చేసి చూపిస్తున్నారు. ఇప్పటికైనా మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే ఆయా రంగాలపై సమీక్షించుకోవాల్సి ఉంటుంది.

## గృహనిర్మాణ రంగానికి గడ్డుకాలం

**ప్రభుత్వం తీరుతో కోలుకోని నిర్మాణరంగం**

**సామాన్యులకు దూరంగా ప్రభుత్వ నిర్ణయాలు**

న్యూఢిల్లీ,మే18 (ప్రజామంటలు):
కేంద్రం జిఎస్టీపై తీసుకుంటున్న కఠిన చర్యల కారణంగా నిర్మాణరంగం పూర్తిగా సంక్షోభంలో పడింది. సామాన్యులు అసలు ఇల్లు కొనాలన్న ఆలోచనలో లేరు. ప్రభుత్వాలు కట్టించే ఇంటి కోసం ఎదురు చూస్తున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో డబుల్ ఇళ్లకు డిమాండ్ పెరిగింది.నిర్మాణరంగానికి అత్యంత కీలకమైన సిమెంటు, స్టీల్, పెయింట్లను మాత్రం విలాస వస్తువుల జాబితాలో ఉంచడం వల్ల నిర్మాణ రంగం కుదేలయ్యింది. సామాన్యులు ఇంటిని కట్టుకునే అవకాశం లేకుండా చేశారు. అలాగే ఇప్పుడు తెలంగాణలో భూమలు ధరలు పెంచడం, రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు కూడా మరింత భారం కాబోతున్నది. ధరాఘాతం కారణంగా కొనుగోలు శక్తి నశించింది. అందువల్ల పేదలు తమకు కూడా ఓ ఇల్లు కావాలసి సర్కార్ వైపు చూస్తున్నారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లకోసం ఆశపడుతున్నారు. సొంత జాగా ఉన్న వారికి ఐదులక్షల సాయం ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి దానిని పెంచుతారేమో అన్న ఆశలో ప్రజలు ఉన్నారు. ఎపిలోనూ జగనన్న కాలనీలతో హడావిడి జరిగింది. గృహనిర్మాణ రంగానికి పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇస్తే తప్ప సామాన్యుల ఇంటికల నెరవేరదని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. సిమెంట్, స్టీలు, గృహసంబంధ వస్తువులపై జిఎస్టీ 18 శాతం జిఎస్టీ కారణంగా వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. హైదరాబాద్ లాంటి నగరంలో కోటి లేనిదే ఓ డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ రావడం లేదు. పేదలు, మధ్యతరగతి వారికి గృహ నిర్మాణం భారం అయ్యిందన్న ఆందోళనలను జిఎస్టీ మండలి పక్కన పెట్టింది. పన్ను అధికమయితే నల్లబజారు బెడద కూడా పెరుగుతుందని వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. భవన నిర్మాణ రంగ వస్తువులపై తలకు మించిన పన్ను వేయడం వల్ల దాని భారం నేరుగా ప్రజలపై పడుతుంది. ఇల్లు కొనుక్కోవాలన్న తపనలో ఉన్న వారికి మరింత భారం అవుతోంది. పన్ను చెల్లింపు విధానాన్ని మరింత సరళతరం చేయాలని, జీఎస్టీ నెట్‌వర్క్‌లో ఉన్న ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నా పట్టించుకోకుండా పెడ ధోరణిలోనే ముందుకు సాగడం కారణంగా విపరీత పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. పెట్రోలు, డీజిల్, సహజవాయువు, విమాన ఇంధనం, ముడి చమురును కూడా జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ప్రజలతో పాటు పార్టీలు కూడా కోరుతున్నారు. పెట్రోలియం ఉత్పత్తులను, ఆల్కహాల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రత్యేక విధానం ఉండాలని అభిప్రాయడుతున్నారు. ప్రస్తుతం ప్రతి నెలా మూడు రకాల రిటర్నులు సమర్పించే బదులు, మూడు నెలలకు ఒకసారి సమర్పిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. అయితే గృహనిర్మాణం పై పన్నులు తగ్గించకపోవడం సరికాదు. దీనిపై తక్షణం పునరాలోచన చేయాలి. దీనిపై ఆదాయాన్ని ఆశించడంతో గృహనిర్మాణ రంగం కుదేలు అవుతోంది. ఇకపోతే చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై భారం మోపకూడదని, అసంఘటిత రంగాన్ని తొక్కిపెట్టకూడదని పలువురు పేర్కొంటున్నారు. నిర్మాణరంగంతో పాటు, అనుబంధ రంగాల్లో 5శాతం పన్ను మాత్రమే ఉంటే సామాన్యులకు మేలుకలుగుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే ఇప్పటికైనా ఇలాంటి వస్తువులపై పన్ను భారం తగ్గించకుంటే దేశంలో గృహనిర్మాణ రంగం కేవలం పెద్దలకు మాత్రమే ప్రత్యేకమని చెప్పుకోవాల్సి వస్తుంది. జీఎస్టీ మండలి చేసిన సిఫార్సులు మన పౌరులకు మరింత మేలు చేస్తాయన్న వాదననుంచి కేంద్రం బయట పడాలి. జీఎస్టీని బలోపేతం చేస్తాయి. కేంద్రం అహంకారాన్ని విడిచిపెట్టి తప్పు దిద్దుకోవాలని, దేశ ప్రజలు చెబుతున్న విషయాన్ని వినాలి. ప్రభుత్వం చిన్న మధ్య తరహా వ్యాపారాల వెన్ను విరిచిందని, లక్షలాది ఉద్యోగాలను పోగొట్టిందని తాజా గణాంకాలు చెబుతున్నాయి. సర్వమంత్రం అయిన జీఎస్టీ ఓ రకంగా ప్రజల నిత్య జీవితాల్లో చీకట్లు నింపుతోందని ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

## పోలవరం నిర్వాసితుల సమస్యలపై నిర్లక్ష్యం

**మాయమాటలుచెబుతున్న వైసిపి,బిజెపిలు**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు వెల్లడి**

ఏలూరు,మే18 (ప్రజామంటలు): పోలవరం నిర్వాసిత గ్రామాల్లో సమస్యలపై గత పదేళ్లుగా టిడిపి, వైసిపి ప్రభుత్వాలు పట్టించుకోలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. ముంపు గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించకుండా మాయమాటలు చెప్తూ ముంపు గ్రామాలకు వస్తోన్న నాయకులను ప్రజలు ఎక్కడికక్కడే నిలదీయాలని పిలుపు నిచ్చారు. పోలవరం ప్రాజెక్టు వల్ల రంపచోడవరం నియోజకవర్గంలోని ఐదు ముంపు మండలాల ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వారి కష్టాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టడం లేదని అన్నారు. నిర్వాసిత కాలనీలు సరిగాలేవని, కనీస సౌకర్యాలు కరువవ య్యారని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. కాఫర్ డ్యాం నిర్మాణం వల్ల దేవీపట్నం మండలంలోని అనేక గ్రామాలు మునిగి పోతాయని తెలిపారు. పోలవరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు ఇవ్వాల్సి ఉందన్నారు. దీనిపై మోడీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలోని వైసిపి, టిడిపి నిలదీయడం లేదని తెలిపారు. బిజెపి కపట నాటకాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. పునరావా సానికి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కూలీలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని శ్రీనివాసరావు విమర్శించారు. దీనిలో భాగంగా రెండు పూటల పని విధానాన్ని అమలు జరుపుతోందన్నారు. గిరిజన ప్రాంతంలో కూలీలు ఒక పూట పొలం పనులు చేసుకుంటూ మరొక పూట ఉపాధి పనులకు వెళ్తుంటారని తెలిపారు. వీరికి ఉపాధి పనులు ఎంతో ఆసరాగా ఉండేవని, ఇప్పుడు రెండు పూటలా ఉపాధి విధానం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఉపాధి పనుల వద్ద కనీస సౌకర్యాలు లేవని తెలిపారు. ఆదివాసీ ప్రాంతాల్లో 200 రోజులు పని దినాలు కల్పించాలని, ఒక పూట మాత్రమే ఉపాధి పనులు పెట్టాలని, కనీస వేతనం అమలు చేయాలని, పని ప్రదేశంలో అన్ని సౌకర్యాలూ కల్పించాలని డిమాండ్ చేశారు.

## అహంకారానికి దూరంగా ఉండాలి

తిరుపతి,మే18(ప్రజామంటలు):
చాణక్య నీతి ప్రకారం అహంకారానికి దూరంగా ఉండాలి. ఇది శత్రువుకు ప్రయోజనాన్ని అందిస్తుంది. అహంకారం కలిగిన వ్యక్తి తరచూ తప్పుడు నిర్ణయాలు తీసుకుంటాడు. అది ఆ తరువాత శత్రువుకు అవకాశంగా మారుతుంది. శత్రువు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాడు. అందుకే అహంకారానికి దూరంగా ఉండాలి. అహంకారం అనేది మనిషికి అతి పెద్ద శత్రువు.అందుకే చాణక్య నీతి ప్రకారం, ఆరోగ్యకరమైన మనస్సు ఆరోగ్యకరమైన శరీరంలోనే ఉంటుంది. ఎలాంటి సమస్యనైనా పరిష్కరించడానికి మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నిరంతరం కృషి చేయాలి. ఆరోగ్యం విషయంలో ఎలాంటి అజాగ్రత్త ఉండకూడదు. తగిన ఆరోగ్యం ఉంటే పని సామర్థ్యం పెరుగుతుంది. శక్తియుక్తులు పెంపొందుతాయి. శత్రువును ఓడించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. చాణక్య నీతి ప్రకారం సత్యాన్ని అంటిపెట్టుకునే మనిషి నీతినియమాలను అనుసరిస్తాడు. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని కలిగివుంటాడు. అటువంటప్పుడు శత్రువు అతనికి భయపడతాడు. సత్యాన్ని అంటిపెట్టుకునే లక్షణాన్ని ఎప్పటికీ వదులుకోకూడదు. సత్యాన్ని ఎవరూ ఓడించలేరు. దీనిని పాటించేందుకు కొంత సమయం పట్టవచ్చు. కానీ చివరికి సత్యమే విజయం సాధిస్తుంది. ఈ విషయం ఎప్పటికీ మరచిపోకూడదు. చాణక్య నీతి ప్రకారం, శత్రువు మీ ప్రతి కదలికను, కార్యాచరణను నిశితంగా గమనిస్తూ ఉంటాడు. అటువంటప్పుడు మీ స్వల్ప అజాగ్రత్త కూడా అతనికి ప్రయోజనకరంగా మారుతుంది. మీరు శత్రువును ఓడించాలనుకుంటే, మీరు నిత్యం మీ చుట్టూ నమ్మకమైన వ్యక్తులను ఉంచుకోవాలి. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, కఠినమైన క్రమశిక్షణ కలిగివుంటూ నీతి నియమాలను పాటించాలి.

# ఈజీఎస్ పనులకు ఆసక్తి కలిగిన కూలీల కోసం తగు చర్యలు తీసుకోవాలి

## అదనపు కలెక్టర్ దివాకర




**జగిత్యాల మే 18 (ప్రజామంటలు):** వచ్చే వారం నుండి అన్నీ గ్రామాలలో ఈజీఎస్ పనులకు రావడానికి ఆసక్తి కలిగి ఉన్న కూలీలను గుర్తించి వారందరిని పనికి తీసుకురావడానికి తగు చర్యలు తీసుకోవాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఎంపీడీవో లు మరియు ఏపీఓ లతో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అదే విధంగా రాబోయే నెల రోజుల వరకు ప్రతి గ్రామంలో నిరంతరంగా పని కల్పించుటకు కావాల్సిన పనులను గుర్తించి సిద్ధంగా ఉండాలని సూచించారు. మండలాల వారీగా తక్కువ లేబర్ రిపోర్ట్ అవుతున్న, తక్కువ లేబర్ వస్తున్నందుకు కారణాలు తెలుసుకొని ఎక్కువ మొత్తంలో కూలీలు హాజరు అగుటకు తగు సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కువ కూలీలు హాజరు అవుతున్న గ్రామాలలో ఒక పని పూర్తి కాగానే మరొక పనిని గుర్తించి కూలీలు పనికి వచ్చేటట్లు మరియు హాజరు శాతం తగ్గకుండా చూడాలని సూచించారు. ఒకే కుటుంబంలోని ఎక్కువ మంది కూలీలు పని వచ్చేటట్లు తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం ఎక్కువ కుటుంబాలకు 100 రోజుల ఉపాధి హామీ కల్పించుటకు గ్రామాల వారీగా తగు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అన్నీ గ్రామాలలో ఎంఎల్ ట్యాంక్ పనులు, పంట కాలువలు మరియు ఫీడర్ ఛానల్ పూడిక తీత పనులు మరియు రైతులకు ఉపయోగపడే పనులను ఎక్కువ మొత్తంలో చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా ఇతర అంశాలకు సంబంధించి అమ్మ ఆదర్శ పాఠశాలలో గుర్తించినటువంటి పనులను జూన్ 12 లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం సమీపిస్తున్నందున అన్నీ గ్రామాలలో చెత్తను తొలగించి మురికి కాలువలను శుభ్రం చేయుటకు, వాన నీరు నీలిచి ఉండే ప్రాంతాలను గుర్తించి వారిని పూడ్చాలని ఆయిల్ బాల్స్ వేయడం, యాంటీ లార్వా లిక్విడ్ స్ప్రే చేయడం వంటివి చేయాలని, దోమల నివారణకు ఫాగింగ్ మిషన్ ద్వారా ఫాగింగ్ చేయించాలని అధికారులను ఆదేశించారు. ద

మరియు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు ప్రతి మంగళ వారం మరియు శనివారం వారికి కేటాయించిన గ్రామాలలో పర్యటించి పారిశుద్ధ్యమునకు తగు చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పి సి.ఇ.ఓ. రఘువరన్, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మదన్ మోహన్, అన్నీ మండలాల ఎం.పి.డి.ఓ.లు, ఏ.పి.ఓ. లు, తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన సాజిత్ పాషాను పరామర్శించిన మాజీ సర్పంచ్ మల్లికార్జున్



**వేలేర్ మే 18 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని గ్రామ 9వ వార్డుకు చేందిన సాజిత్ పాషా అనే యువకుడు ఇటీవల ప్రమాదనికి గురి కాగా హైద్రాబాద్ నిమల్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వేలేరు మండల మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్. ఈ రోజు నిమ్స్ హాస్పటల్ కెళ్ళి గాయపడిన యువకుడిని పరామర్శించి ధైర్యం చెప్పి కుటంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పడం జరిగింది. ఇటీవల సాజిత్ పాషా చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి నుండి నాలుగు లక్షల రూపాయల ఎల్.ఒ.సి. ని కూడా మల్లికార్జున్ ఇప్పించడం జరిగింది. వారి వెంట ఎండీ. యూసుఫ్, ఎండి జావిద్, పాల్గొన్నారు.

## బ్రేక్ఫాస్ట్‌కు వెళ్ళి తిరిగిరాని

# వివాహిత మహిళ

**సికింద్రాబాద్ మే 18 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వివాహిత మహిళ మిస్సింగ్ అయింది. వారాసిగూడ ఎస్ఐ సుధాకర్ కథనం ప్రకారం.... పార్శీగుట్ట సంజీవ పురం కు చెందిన షబానా భాను (40) అనే మహిళ ఈనెల 16న ఉదయం బ్రేక్ ఫాస్ట్ కోసం రాఘవ గార్డెన్ వద్దకు వెళ్ళి, తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు తమకు తెలిసిన అన్ని చోట్ల వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో తల్లి కనిపించడం లేదంటూ కూతురు హుమేరా సాదియా పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫొటోలో కనిపిస్తున్న మహిళ ఆచూకీ తెలిసిన వారు తమకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు.



## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



**జగిత్యాల మే 18 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని వైశ్య భవన్ వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయం లో వాసవి మాత 1009వ జయంతిని పురస్కరించుకొని ఉదయం కలశ స్థాపన, గణపతి పూజ, ఉత్సవ విగ్రహ శోభా యాత్ర, పల్లకి సేవ, భక్తుల స్వహస్థాలచే పంచామృత అభిషేకం, సామూహిక కుంకుమ పూజ, అన్న దానం తో కార్య క్రమాలు ముగిసాయి. బ్రహ్మశ్రీ తిగుళ్ల విషు శర్మ, ఆలయ అర్చకులు కార్య క్రమాలు వేదోక్తగా జరిపారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు మంచాల క్రిష్ణ, ఉపాధ్యక్షులు ఊ టూరి ప్రభాకర్, కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కముటాల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, ఆలయ కమిటీ నిర్వాహకులు పల్లెర్ల కిషన్, మార రాజేశం, సంగెం భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేజిటేబుల్స్, ఫ్రూట్స్ షాప్ ప్రారంభోత్సవం

## సర్పంచ్ కొండ గణేష్



**సైదాపూర్ మే 18 (ప్రజామంటలు):** వెజిటేబుల్స్, ఫ్రూట్స్ షాప్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాజా మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండ గణేష్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ వేనక్కేపల్లి పెట్రోల్ పంపు ఎదురుగా బోయిని శ్రీనివాస్ లతా దంపతులు ఏర్పాటు చేసిన వెజిటేబుల్స్, ఫ్రూట్స్ షాప్ ను కొండ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండ గణేష్ మాట్లాడుతూ.... గతంలో ఫ్రూట్స్ కావాలంటే హుజురాబాద్, హుస్నాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాలకు వెళ్లి కొనుక్కోవలసిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు మన దగ్గరలోనే వెజిటేబుల్ షాప్ ను ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. వెజిటేబుల్స్, ఫ్రూట్స్ షాపును ఏర్పాటు చేసిన బోయిని శ్రీనివాస్ లతా దంపతులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను, పండ్లను విక్రయించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్ కొడగాని మోహన్ రావు, బొమ్మగాని రాజు గౌడ్, సైదాపూర్ మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పున్నం రామ్మూర్తి,గౌరవ అధ్యక్షులు దూకిడి తిరుపతి, తాజా మాజీ ఉప సర్పంచ్ కొత్త మధుసూదన్ రెడ్డి,గడ్డం శేఖర్, అందే అనిల్, మాజీ వార్డు సభ్యులు కాలువల సాగర్, గాదపాక కార్తీక్, మోలుగురి రాజు, కల్వల ప్రశాంత్, భవన నిర్మాణ సంఘం సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా బిబికే క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**గొల్లపల్లి మే 18 (ప్రజామంటలు):** మండలంలోని భీమ్రాజు పల్లి గ్రామంలో భీమ్రాజు పల్లి బొమ్మన కుమార్ క్రికెట్ టోర్నమెంటు (బిబికే) శనివారం నిర్వాకులు బొమ్మన కుమార్ఘనంగా ప్రారంభించారు.కీ:శే : కంది లక్ష్మీ నరసమ్మ, నారాయణ, బొమ్మన వెంకమ్మ, బుచ్చయ్య జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. రూ. 40,000 విలువ చేసే క్రికెట్ సామాగ్రి, టీ షర్ట్స్ కిట్టును శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద పూజ చేసి క్రీడాకారులకు బొమ్మన కుమార్, తండ్రి బొమ్మన భీమయ్య, కూతురు బొమ్మెన ముక్తామని, నరేందర్ అందజేశారు. అనంతరం టాస్క్ వేసి బొమ్మన కుమార్,ముక్తామని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో ఉదయం భీమ్రాజు పల్లి వర్సెస్ బి టీమ్, లక్ష్మీపూర్ జట్టు తలపడగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ (లక్ష్మీపూర్) విన్నర్ కిరణ్ ట్రోఫీ గెలుపొందారు. మధ్యాహ్నం తర్వాత ఆడిన క్రికెట్ టోర్నమెంట్లో భీమ్రాజు పల్లి ఏ టీమ్ వర్సెస్ దమ్మన్నపేట జట్టు తలపడగా దమ్మన్నపేట జట్టు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీ శ్రావణ్ అందుకున్నారు. అలాగే భీమ్ రాజు పల్లి జూనియర్ వర్సెస్ లక్ష్మీపూర్ జట్లు తడపడగా లక్ష్మీపూర్ జట్టు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీ గెలుపొందారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విన్నర్లకు బొమ్మన కుమార్, ముక్తామని ట్రోపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చింతపంటి శశికళ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మాజీ సర్పంచులు రేవల్లి సత్యనారాయణ, చిర్ర గంగాధర్, సరసాన్ని తిరుపతిరెడ్డి, రేవల్లి లింగన్న, ఆలయ కమిటీ సభ్యులు కంది స్వామి, బొమ్మన వెంకటేశం, సింగారపు లచ్చయ్య, మహేష్ రేవెల్ల సత్తయ్య, సాగర్, సామల రవి, రాయలింగు, తాడూరు సత్యనారాయణ, గంగం వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, అంకం భూమయ్య, అభిషేక్ రెడ్డి, కంది వెంకటేశం, కంది సత్యనారాయణ, చింతల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క రైతు కూడా ఎలాంటి అధైర్య పడాల్సిన అవసరం లేదు

## ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుంది



**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 17 (ప్రజామంటలు):** రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి ని శుక్రవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హైదరాబాద్ లో కలిసి నియోజకవర్గంలోని వడ్ల కొనుగోలు విషయంపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.... నియోజక వర్గంలో వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, గన్ని బ్యాగుల కొరత, ట్రాన్స్పోర్ట్ కి ఇబ్బందులు లేకుండా చూడాలని, తడిసిన ధాన్యాన్ని కూడా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని వారినీ కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందనీ, మంత్రి కూడా వెంటనే స్పందించి వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి,గన్ని బ్యాగ్స్,ట్రాన్స్పోర్ట్ కి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,అదే విధంగా జగిత్యాల జిల్లా కు మరియు ధర్మపురి నియోజక వర్గానికి సంబంధించి మరో 129 మిల్లులకు అలాట్మెంట్ ఇస్తు ఆదేశాలు జారీ చేయడం జరిగిందనీ, ఇట్టి ఆదేశాలు జారీ చేసినందుకు మంత్రి కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని, గత ప్రభుత్వంలో వడ్ల కొనుగోలు పరిస్థితి ఏ విధంగా ఉంది,కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వడ్ల కొనుగోలు ఏ విధంగా ఉందో రైతంగం గమనించాలని, ఏ ఒక్క రైతు కూడా ఎలాంటి అధైర్య పడాల్సిన అవసరం లేదని,ప్రతి గింజ కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

# యువతి అదృశ్యం

**భీమదేవరపల్లి మే 18 (ప్రజామంటలు):**



మండలంలోని వంగర గ్రామానికి చెందిన యువతి అదృశ్యమైనట్లు ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు. వారు తెలిపినవివరాల ప్రకారం.. వంగర గ్రామానికి చెందిన రితిక (24) మే 16వ తేదీ రాత్రి నుండి కనిపించడం లేదని అన్నారు. అమ్మాయి ఎరుపు రంగు, కోల ముఖము, కొంచెం మెల్ల కన్ను, నీలం రంగు పంజాబీ డ్రెస్, తెలుపు రంగు పైజామా, వేసుకొని ఉన్నది. ఆచూకీ కోసం బంధువులు కుటుంబ సభ్యులు స్నేహితుల ఇళ్లలో వెతికిన సమాచారం లభించలేదని కుటుంబ సభ్యులు అన్నారు. అమ్మాయి కనిపించిన వారు వంగర ఎస్సై 8712685132, పి.ఎస్ 8712685016 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు

## టీవీ సీరియల్ నటుడు

# 'చందు' అంత్యక్రియలు

**రెజిమెంటల్ బజార్ నుంచి అంతిమయాత్ర**



**సికింద్రాబాద్ మే 18 (ప్రజామంటలు):** ఆత్మహత్య చేసుకున్న టీవీ సీరియల్ నటుడు చంద్రకాంత్ అంత్యక్రియలు శనివారం సాయంత్రం బన్సీలాల్ పేట హిందూ శ్మశానవాటికలో జరిగాయి. రెజిమెంటల్ బజార్ లోని ఆయన ఇంటి నుంచి అంతిమయాత్ర నిర్వహించగా, చందు కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్, పలువురు సహచర నటులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, ఘనంగా నివాళులు అర్పించారు. చందు శుక్రవారం ఉరి వేసుకొని మణికొండలో సూసైడ్ చేసుకున్న విషయం విదితమే. చందు తండ్రి వెంకటేశ్, భార్య శిల్ప, ఇద్దరు పిల్లలు చందు మృతదేహం వద్ద విలపించడం అందరిని కలచివేసింది. మనవడితో కలసి తండ్రి వెంకటేశ్ చందు చితికి నిప్పంటించారు. కడసారి చందు ను చూడడానికి స్నేహితులు, అభిమానులు బన్సీలాల్ పేట శ్మశాన వాటికకు తరలివచ్చారు.

## ఎప్ సెట్ లో మెట్‌పల్లి విద్యార్థికి 5599 ర్యాంక్

**మెట్టుపల్లి మే 18(ప్రజామంటలు):**



శనివారం విడుదలైన ఎప్ సెట్ 2024 పరీక్ష ఫలితాల్లో మెట్ పల్లి పట్టణానికి చెందిన పసునూరి రామ్ చరణ్ కు 5599 స్టేట్ ర్యాంక్ వచ్చింది. హైస్కూల్ నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ చదువులు చదివి కూడా, తాజాఎప్‌సెట్ అగ్రికల్చర్ అండ్ ఫార్మాసి స్ట్రీమ్ విభాగంలో 77.5 మార్కులతో ఈ ర్యాంక్ సాధించి నట్టు ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు.

## ఎంసెట్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థిని శ్రావణి కి 8386 ర్యాంక్

**భీమదేవరపల్లి మే 18 (ప్రజామంటలు):**



మండలం లోని కస్తూరిబా గాంధీ విద్యాలయ పాఠశాల విద్యార్థిని నామల శ్రావణి 8386 ర్యాంకు సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ పి. జ్యోతి తెలిపారు. ఆమె శనివారం విలేకరులతో మాట్లాడుతూ కేజీబీవీ లో చదివిన విద్యార్థికి ర్యాంకు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి ఎద్దు మృతి

**ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేయాలి**

**తనకు న్యాయం చేయాలని రైతు వినతి**



**మహాదేవపూర్ మే 18(ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని కొత్తపేట శివారులో 11 కెవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తగిలి రైతు పరిషబోయిన మహేష్ చెందిన సుమారు లక్ష పది వేయిల రూపాయల ఎద్దు మృతి చెందింది రైతు మాట్లాడుతూ... ఎద్దు మేత కోసం వెళ్లి ట్రాన్స్ఫార్మర్ కిందికి ఉండడంతో వ్యవసాయం చేసే ఎద్దు చనిపోవడం చాలా బాధగా ఉందని అన్నారు వరుసగా ఈ నెలలో నాలుగవ ఘటన మూగ జీవాలు మృత్యువాత పడుతూనే ఉన్నాయి ఇలా జరుగుతున్న విద్యుత్ అధికారులు కనీసం ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేయకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని బాధ్యత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి తనకు న్యాయం చేయాలని విద్యుత్ అధికారులను కోరారు.

# నిందితుల రిమాండ్




**వేలేరు మే 18 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని వాయిలకుంట తండాకు చెందిన బానోత నారాయణ మరియు భానోతు అనిల్ లను రిమాండ్ కు పంపనైనది. బానోతు నారాయణ కూతురు అయిన శిరీష వేరే అబ్బాయిని ప్రేమించి పెళ్లి చేసుకుంటుందని తెలిసి హాస్టల్ నుంచి ఇంటికి తీసుకువచ్చి ఒక గదిలో పెట్టి తాళం వేసి వేధించంగా ఆ అమ్మాయి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోయింది దానికి కారణమైన శిరీష తండ్రి అయిన నారాయణ మరియు అతని కొడుకు అనిల్ లను ఈరోజు రిమాండ్ కు పంపనైనదని ఎస్సై హరిత తెలిపారు.

## బ్రహ్మంగారి నాటకంలో పాల్గొన్న కళాకారులకు ఘనసత్కారం



**జగిత్యాల మే 18 (ప్రజామంటలు):** స్థానిక పురానిపేట్ లోని విశ్వకర్మ సత్సంగ భవన్ లో శ్రీ మద్విరాట్ శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారు జీవ సమాధి అయిన వైశాఖ శుద్ధ దశమి పర్వ దినం సందర్భంగా ఆరాధనోత్సవాలు ఘనంగా జరిగాయి. శనివారం ఉదయం ప్రత్యేక సత్సంగము,భజనలు, అన్నదానము తో కార్య క్రమాలు ముగిసాయి. గతనెల బ్రహ్మం గారి చరిత్ర నాటకంలో పాల్గొన్న కళాకరులందరినీ ఈసందర్భంగా సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో యోగా గురూజీ వంగళ భస్కరాచారి, టీవీ సత్యం, తవుటు రామచంద్రం, రత్నయ్య, పూర్ణ చందర్, సత్య నారాయణ, రఘు, తిరుపతి సత్సంగ సభ్యులు, మాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

**వనతడుపుల రమణాచారి**



**మల్లాపూర్ మే 18 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల్ మొగిలిపేట గ్రామమైన వనతడుపుల రమణాచారి గ్రామానికి ఏదైనా సేవ చేయాలని ప్రజలకు ఈ వేసవికాలం స్వతహాగా ట్రాక్టర్ తీసుకొని పేద ప్రజలకు వేసవికాలం అయినప్పటి నుంచి ఇప్పటివరకు పేద ప్రజలకు ట్యాంకర్ ద్వారా ప్రతి వార్డులకు నీరు అందించడం జరుగుతుందని ఎక్కడెక్కడ వాటర్ సప్లై లేదో అక్కడికి వెళ్లి ట్యాంకర్ ద్వారా నీరు అందించడం జరిగిందని వేసవికాలం అయిపోయింతవరకు వాటర్ ట్యాంక్ ద్వారా నీరు అందించడం జరుగుతుందని వనతడుపుల రమణాచారి తెలిపారు. మన గ్రామ చెరువులో మట్టి తీసిన ఉపాధి పనివారికి శనివారం ఉదయం అల్పాహారంగా ఉప్మా అందించడం జరిగింది. ప్రతి సోమవారం అల్పాహారం ఇవ్వడం జరుగుతుంది. గత సోమవారం ఎన్నికలు ఉండడంతో శనివారం ఉప్మా అందించడం జరిగింది. మొత్తం 350 ఉపాధి పనివారికి అల్పాహారం అందించానని రమణచారి తెలిపారు.

## టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు సన్మానించిన ఎన్నారై



**మెట్‌పల్లి మే 18 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు ను కాంగ్రెస్ పార్టీ మెట్‌పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా కుమారుడు ఎన్నారై జుబేర్ ఘనంగా సన్మానించారు. జుబేర్ దుబాయ్ నుండి ఇటీవల స్వగ్రామానికి తిరిగి రావడంతో సుజీత్ రావు శనివారం ఖుతుబోద్దీన్ ఇంటికి వెళ్లి జుబేర్ యోగక్షేమాలు తెలుసుకున్నాడు. జుబేర్ సుజీత్ రావు ను శాలువాతో సన్మానించాడు.

## వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**దొగ్గలి శ్రీధర్ డిమాండ్**



**కరీంనగర్ మే 18 (ప్రజామంటలు):** వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ప్రభావాన్ని కోరారు.విద్యా సంవత్సరం చివరి దశకు వచ్చిన ఫీజు రీయింబర్స్ మెంట్ అందలేదని అన్నారు. 2022 సంవత్సరం నుండి ఇప్పటి వరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ లోనే 114 కోట్ల రూపాయల బకాయిలు పేరుకు పోయాయని తెలిపారు. దీనితో విద్యార్థులు మరియు కళాశాల యాజమాన్యాలు ఆందోళన పడుతున్నారని అన్నారు.

# సజావుగా కొనసాగిన కొనుగోలు కేంద్రాలు

• రైతులలో హర్షాతిరేకాలు • కాంగ్రెస్ ప్రభుత్వం-రైతు సంక్షేమ ప్రభుత్వం • జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్





**చిగురుమామిడి మే 18 (ప్రజామంటలు):** రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం చిగురుమామిడి మండలంలోని ముల్కనూరు, పీచుపల్లె గ్రామాల్లో వర్షానికి తడిసన దాన్యాన్ని పరిశీలించేందుకు వరి కొనుగోలు కేంద్రాలను జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ సందర్శించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ వర్షం వల్ల ధాన్యానికి ఎలాంటి నష్టం జరగలేదని, తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఈ యాసంగి సీజన్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, నష్టం వాటిల్లకుండా సజావుగా కొనుగోళ్లు పూర్తిచేసిందన్నారు. ఇప్పటికి మండలములో 2,3 సెంటర్లల్లో తప్ప పూర్తి స్థాయిలో కొనుగోలు పూర్తి అయ్యిందన్నారు. ఈ సీజన్లో 1943 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారన్నారు.ప్రభుత్వ పనితీరు పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. గతములో లాగ అధిక తూకం, తాలు పేరుతో మిల్లర్లు క్వింటాల్ కి 5,6 కిలోల తరుగులాంటి ఇబ్బందులు లేకుండా రైతన్నకు అన్ని విధాల అనుకూలంగా ధాన్య సేకరణ జరిగిందన్నారు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు కూడా జమా అయ్యాయన్నారు. బీజేపీ, బిఆరెస్ పార్టీలు రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చుతున్నాయని, అధికారములో ఉండి రైతు సంక్షేమాన్ని మరిచారన్నారు. కేంద్రములో బీజేపీ సర్కారు నల్ల చట్టాలు తెచ్చి రైతన్న నడ్డివిరిచిందని, ఢిల్లీ భార్డర్లో వందలాది మంది రైతన్నల చావుకు కారణమైందన్నారు. బిఆరెస్ ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకుండా మొండి చెయ్యి చూపిందని, లక్ష రూపాయల రుణ మాఫీకి కాలయాపన చేసి దశల వారీగా ఇచ్చిందని, ఆత్మ హత్యలు చేసుకున్న రైతులకు ఆదుకోవడములో విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు నెలాకరుకల్లా 2 లక్షల రుణ మాఫిని చేసి తీరుతుందన్నారు. రైతు సంక్షేమం కోసం రైతు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాననడం రైతుల పట్ల తమ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికి రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి వేణు, గజ్జెల రాములు, ముస్కు ప్రభాకర్ రెడ్డి, పైడిపెల్లి సతీష్, మర్రి శ్రీనివాస్, గుళ్ల సదానందం, యువత నాయకులు గట్టు ప్రశాంత్, కల్వల రాజేశ్వర్ రెడ్డి, పైడిపెల్లి చంద్రయ్య, నవీన్, మధు సిలువెరీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పరీక్షల నిర్వహణకు పక్కడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య - ఇంటర్మీడియట్, ఎస్ ఎస్ సి అడ్వాన్స్ సప్లమెంటరీ,
- గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష - పలు శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సంధ్యారాణి సమావేశం

**హనుమకొండ మే 18 (ప్రజా మంటలు) :** జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి గ్రూప్-1 ప్రిలిమ్స్, ఇంటర్మీడియట్, ఎస్ ఎస్ సి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 9 వ తేదీన ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు టిపిఎస్సి ద్వారా నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. 17 కేంద్రాల్లో 9168 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, రూట్ అధికారులు, ఇన్విజిలెటర్లను నియమించాలని సూచించారు. అదేవిధంగా ఈ నెల 24 నుండి జరిగే ఇంటర్మీడియట్, అడ్వాన్స్ సప్లమెంటరీ, జూన్ 3 నుండి జరిగే ఎస్ ఎస్ సి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షలు 17 కేంద్రాల్లో, ఎస్ ఎస్ సి పరీక్షలు రెండు కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిపి రవీందర్, ఆర్డీఓ సిదం దత్తు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవ రావు, ఎన్ పిడిసిఎల్ ఎస్సి మధుసూదన్, గ్రూప్1 పరీక్షల జిల్లా సమన్వయకర్త చంద్రమౌళి, విద్యుత్, వైద్య ఆరోగ్య, తపాల, పోలీస్,టి ఎస్ ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా ఉత్తర నక్షత్ర పూజ,అభిషేకము...!

**జమ్మికుంట (ప్రజా మంటలు)** జమ్మికుంట పట్టణంలో అయ్యప్ప దేవాలయంలో ఉత్తర నక్షత్ర పూజ కార్యక్రమం ఉదయం7:00 గంటలకు లక్ష్మి గణపతి హోమం నిర్వహించారు. అలాగే ప్రతి బుధ, శనివారాల్లో నిత్య లక్ష్మీ గణపతి హోమం నిర్వహించడం జరుగుతుంది. అలాగే ప్రతి సంవత్సరానికి దేవాలయములో 108 లక్ష్మీ గణపతి హోమాలు నిర్వహించడం ఈ దేవాలయం యొక్క ప్రత్యేకత. ఈరోజు జరిగిన లక్ష్మీ గణపతి హోమం ఉత్తరా నక్షత్ర పూజ స్వామివారికి నవవిధ అభిషేకములు విశేష అలంకరణ ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ సిరిమల్ల జయేందర్ గురు స్వామి ఓల్లాల జగదీశ్వర్, పంతాటి రవీందర్, ఏబిసి రమేష్, దాసరి సదానందం, చాకినపల్లి తిరుపతి, యామిని వెంకట్ రెడ్డి, ఎదులాపురం అశోక్, రావుల శ్రీనివాస్, రాంపల్లి జయప్రకాష్, పసునూటి మురళి, ఏ. శ్రీధర్, బత్తిని సాంబయ్య, మయూరి శ్రీనివాస్, బ్రహ్మాజీ సోమశేఖర్, బిస్సాడి రాజు తదితరులు పాల్గొన్నారు.



## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- నష్టపోయిన రైతులను ఆదుకోవాలి - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**చిగురుమామిడి మే 18 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇందుర్తి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసి పోయిందని వారన్నారు. కోనుగోలుకేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయనందున వర్షాలకు తడిసిందని చేతికి అందిన పంట నీటిపాలైందని వారు అన్నారు కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అన్నారు వరి ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని మరి ధాన్యం 500 బోనస్ తో పాటు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలని వారు అన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోన్నం శ్రీనివాస్, మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, కంటే శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గార్డస్ సతీష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గుళ్ళ కిష్టయ్య, బిజెపి సీనియర్ నాయకులు కొంకటి లక్ష్మణ్, కూన పోచయ్య, రామ్ రెడ్డి, బిమర లక్ష్మన్ బూత్ అధ్యక్షులు బుర్ర సతీష్, తులాల వెంకటేశ్వర్లు, ఎన్నము సంతోష్, కొంకటి లక్ష్మి మరియు సాయి, కిరణ్, సాత్విక్, పోతరవేని శ్రీనివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్**



**జమ్మికుంట మే 18 (ప్రజామంటలు):** అకాల వర్షాలతో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు త్వరగా జరగకపోవడంతో ధాన్యం తడిసి ముద్దయి మొలకెత్తుతున్న నేటికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల సమీక్ష లేదు చిత్తశుద్ధి అంతకన్న లేకపోవడంతో ఈరోజున మొక్కజొన్న మరియు వడ్ల కొనుగోలు సెంటర్ కు వెళ్లి తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ఎలాంటి కటింగ్ లు లేకుండా తడిదాన్యం కొనుగోలు చేసి క్వింటాలు కు 500/-రూ"ల బోనస్ ప్రకటించి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, కోర రవీందర్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, ఇటికల స్వరూప, ఎద్దుల పురం అశోక్, మేక సుధాకర్ రెడ్డి, కొమ్ము అశోక్, రావుల శ్రీనివాస్, ఠాగూర్ రాకేష్, మోడం రాజు, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, సమ్మిరెడ్డి, ఎర్ర వెంకటేష్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఐ.కె.పి. సెంటర్లలో వరి ధాన్యం పరిశీలించిన బిజెపి నాయకులు



**ఇల్లందకుంట మే 18 (ప్రజామంటలు):** బిజెపి మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి చుసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చుడాలని ఓట్లు వేయించుకుని. ఇప్పుడు రైతులను పట్టించుకోవడం లేదని అలాగే ఐ.కే.పి. సేంటర్ల వద్ద సరిగ్గా కార్మికులు లేక రైతులే సంచుల్లో ధాన్యాన్ని నింపుకునే దుస్థితి నెలకొందని. ప్రభుత్వం రైతులకు ఎలాంటి అసౌకర్యలు కలగకుండా చుడాలని తడిసిన ధాన్యాన్ని ఏలాంటి తాలు, తేమ, తరుగు, లేకుండా ప్రభుత్వం వెంటనే కోనుగోలు చేసి రైతులకు 500 బోనస్ ఇవ్వాలని తక్షణమే వడ్ల కోనుగోలు చేపట్టి రైతులకు ఎలాంటినష్టం జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల బిజెపి అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల రమేష్, కిసాన్ మొర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు కందాల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి అరేల్లి శ్రీనివాస్, మడ్డి శ్రీనివాస్, గోర్రే ఓదేలు, అనిల్, గోపాల్, విజేందర్, బండి రమేష్, పుట్ట శ్రీదర్, నరేడ్ల అనిల్, భద్రయ్య, సాయి, రైతులు పాల్గొన్నారు.

## ఆస్తికోసం తల్లీ కూతుళ్లను హత్య చేసిన దుండగుడు

**ఖమ్మం,మే18:** ఖమ్మం జిల్లాలో దారుణం జరిగింది. ఆస్తి కోసం ఓ వ్యక్తి తన తల్లి, ఇద్దరు కూతుళ్లను హతమార్చాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు తల తల్లితో పాటు ఇద్దరు కుమార్తెలను హత్య చేశాడు. తన పేరుపై ఆస్తి రాసివ్వలేదని కోపం పెంచుకున్న వెంకటేశ్వర్లు.. తల్లి పిచ్చమ్మ (60)ను గొంతు నులిమి హతమార్చాడు.

# జక్కన్న మూవీ కోసం మళయాల నటుడు పృథ్వీరాజ్

## ఎక్స్‌లో వైరల్‌గా మారిన వార్త




మహేశ్‌బాబు హీరోగా దర్శకధీరుడు రాజమౌళి ఓ భారీ ప్రాజెక్ట్ రూపొందించనున్న విషయం తెలిసిందే. ఎంబి 29గా ఇది ప్రచారంలో ఉంది. దీనిపై వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఎక్స్‌లో షేర్ అవుతోంది. దీంతో ఈ హ్యాష్ ట్యాగ్ మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రంలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకపాత్రలో కనిపించనున్నారట. ఈ విషయమై పృథ్వీరాజ్‌ను రాజమౌళి సంప్రదించారని.. ఆయన కూడా ఓకే చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన ఇందులో విలన్‌గా కనిపించనున్నారట. దీనిపై అధికారిక ప్రకటన కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే మహేశ్-పృథ్వీలను ఒకే స్క్రీన్‌పై చూడొచ్చని అభిమానులు ఆశపడుతున్నారు. మలయాళంలో స్టార్‌గా ఎదిగిన పృథ్వీరాజ్ ఇటీవల 'సలార్'తో ప్రేక్షకులకు ఆకట్టుకున్నారు. ఇప్పుడీ చిత్రంతోనూ ఇక్కడ అభిమానులను సొంతం చేసుకోవచ్చని భావించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఆయన్ని తీసుకోవడం వల్ల మలయాళంలోనూ సినిమాను ప్రమోట్ చేసుకోవచ్చని చిత్రబృందం ఆలోచించినట్లు టాక్. తాజాగా ఈ సినిమా కాస్టింగ్ డైరెక్టర్ విషయంలో రూమర్స్ రాగా టీమ్ వాటిని ఖండించింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఏ అప్‌డేట్ అయినా నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటిస్తుందని క్లారిటీ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ గురించి రాజమౌళి ఇటీవల ఓ సందర్భంలో మాట్లాడుతూ.. నటీనటుల ఎంపిక ప్రక్రియ జరుగుతున్నట్లు చెప్పారు. త్వరలోనే సినిమా టైటిల్‌ను ప్రకటిస్తామన్నారు. ఈ సినిమాను 'మహారాజ్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో మహేశ్‌కు సంబంధించిన ఎనిమిది లుక్స్‌ను జక్కన్న టీమ్ రెడీ చేసినట్లు టాక్.

# హాలీవుడ్ మ్యాగజైన్‌లో దీపికా పదుకొణె

డెడ్‌లైన్స్ గ్లోబల్ డిస్‌రప్టర్స్ అనే హాలీవుడ్ మ్యాగజైన్ ప్రతీ ఏడాది.. ప్రపంచవ్యాప్తంగా వినోదరంగంలో రాణిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ నటీనటుల జాబితాను విడుదల చేస్తుంది. ఇటీవలే విడుదల చేసిన ఈ ఏడాది జాబితాలో ప్రముఖ బాలీవుడ్ అగ్రతార దీపికా పదుకొణె చోటు దక్కించుకుంది. ఈ గౌరవాన్ని అందుకున్న ఏకైక భారతీయ నటిగా దీపిక నిలిచింది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దీపిక తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ..కొన్ని ఆసక్తికర విషయాల్ని తన అభిమానులతో పంచుకుంది. 'నటించిన సినిమా విజయం అందుకోవాలి, బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురవాలి, పాత్ర మెప్పించాలి, సినీ ప్రియులు కథనంతో పాటు సాగిపోయేలా కథలను ఎంపిక చేసుకోవాలి, అవార్డులు ప్రశంసలు దక్కాలి, మంచి స్థాయిలో ఉండాలి..ఇలా ఇవే ముఖ్యమంటారు కొందరు నటీనటులు. నా దృష్టిలో ముఖ్యమైనవి ఏమైనా ఉన్నాయంటే అది ఒక మంచి వ్యక్తిగా ఎదగడం, మంచి వ్యక్తులతో సమయం గడపడం, సెట్‌లోని అనుభవాలను మర్చిపోలేని జ్ఞాపకాలుగా గుర్తుచేసుకోవడం. ఇవే నాకు ముఖ్యం. ఇప్పుడీ గౌరవానికి కూడా కారణం అదే అని నా అభిప్రాయం'. ప్రపంచం చాలా చిన్నదై పోయిందని నేను అనుకుంటున్నా. సినీ రంగంలోని పరిశ్రమలన్నీ ఒక్కచోట చేరి ఈ ప్రపంచానికి గొప్ప కథలు చెప్పేందుకు సిద్ధమవుతున్నాయి. మనం చెప్పే కథల వల్లే ఈ ప్రపంచంలో మార్పులు వస్తున్నాయని నేననుకోవట్లేదు. ప్రేక్షకులు మెచ్చేలా, ఆశ్చర్యపోయేలా, ఆసక్తికరమైన కథలు మాత్రమే మనం చెబుతున్నాం. అదే జరుగుతుంది కూడా'. 'ఓం శాంతి ఓం' సినిమా కోసం నేను అసలు ఆడిషన్ ఇవ్వలేదు. 2007లో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న ఈ చిత్రంతోనే నేను బాలీవుడ్‌కి పరిచయమయ్యా. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఏ ఆడిషన్ చేయకుండానే నన్ను ఎంపిక చేశారు.అలా మొదలైన నా ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నా'. 'బాలీవుడ్‌లోనే కాదు హాలీవుడ్‌లోనూ నన్ను ప్రేక్షకుల ఆదరిస్తున్నారు. పదేళ్ల క్రితం నేను హాలీవుడ్ సినిమాలకు ఆడిషన్ ఇచ్చా.



అక్కడంతా కొత్త విధానం. అక్కడి సినిమాలోని నటనకు తగ్గట్టు నేను ఫాన్సీ యాక్టింగ్ స్కూల్లో చేరలేదు, ఇంగ్లిష్ నటనలో శిక్షణ తీసుకోలేదు. కానీ ఒక్కసారి హాలీవుడ్‌లో అడుగుపెట్టిన తర్వాత ఇంగ్లిష్ సినిమాలకి తగ్గ నైపుణ్యాలను నేర్చుకున్నట్లు చెప్పారు.

# రామోజీ ఫిల్మ్ సిటీలో మలేషియా సెట్టింగ్

## - శరవేగంగా పుష్ప-2 షూటింగ్

## - ఐటమ్ సాంగ్ కోసం జాన్వీని ఒప్పించే ప్రయత్నం



అనుకున్న తేదీ ఆగస్ట్ 15న ఎలాగైనా విడుదల చేయాలని 'పుష్ప 2' టీమ్ షూటింగ్ పూర్తి చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నది. అందుకు తగ్గట్టే రాత్రింబవళ్లు పని చేస్తున్నారు. అయితే ఐటమ్ సాంగ్ కోసం ఇంతవరకూ ఎవరినీ ఖరారు చేయలేదని తెలుస్తోంది. చివరకు జాన్వీ కపూర్‌ను ఒప్పించేలా డైరెక్టర్ సుకుమార్ ఉన్నట్లు టాక్. ఈ సినిమా కోసం మలేషియాలో కీలకమైన సన్నివేశాల్ని తెరకెక్కించాలనుకొన్నారు.

అయితే ఇప్పుడు అంత టైమ్ లేదు. అందుకే హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీనే మలేషియాగా మారుస్తున్నారు. అక్కడ ఈ సినిమా కోసం ఓ భారీ సెట్ తీర్చిదిద్దారు. అక్కడే మలేషియాలో తెరకెక్కించాల్సిన సీన్స్ షూట్ చేస్తున్నారు. 'పుష్ప 2' షూటింగ్ ఎంత వేగంగా జరుగుతున్నా టీమ్‌ని రెండు విషయాలు ఇబ్బంది పెడుతున్నాయని తెలుస్తోంది. ఒకటి.. ఫహద్ ఫాజిల్ ఈ సినిమాకు డేట్లు కేటాయించడం లేదు. ఈ సినిమాలో ఫహద్ కీలక ప్రాత పోషిస్తున్న సంగతి తెలిసిందే. తనపై ఇప్పటికే కొంతమేర షూటింగ్ చేశారు. అయితే మరో 15 రోజుల కాల్షీట్లు అవసరం అయ్యాయి. కానీ ఫహద్‌కు ఉన్న బిజీ కారణంగా డేట్లు కేటాయించడం లేదు. మరోవైపు ఐటెమ్ సాంగ్ చేసే హీరోయిన్ సమస్య కూడా వెంటాడుతోంది. ఐటెమ్ గాళ్‌గా ఎవరిని తీసుకోవాలన్న విషయంలో ఇంకా ఓ క్లారిటీకి రాలేదని తెలుస్తోంది. చాలామంది అగ్ర కథానాయికల పేర్లు పరిశీలించారు. కానీ ఏదీ ఇంకా ఫైనల్ కాలేదు. ఎవరూ దొరకని పక్షంలో ఈ పాటని జాన్వీకపూర్‌తో చేయాలని భావిస్తున్నారట. ఈ విషయంలో ఈ వారంలో ఓ స్పష్టత వస్తుందని చెబుతున్నారు. ఇటీవల ' 2' నుంచి టైటిల్ సాంగ్ విడుదలైంది. మరో పాటను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అల్లు అర్జున్ సరసన రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# హీరామండి మరువలేని అనుభవం

## మనీషా కోయిరాలతో నటించడం అదృష్టం: సోనాక్షి



ప్రస్తుతం 'హీరామండి'కు సంబంధించిన వార్తలే కనిపిస్తున్నాయి. ఇటీవల విడుదలైన ఈ సిరీస్ ప్రశంసలు అందుకుంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనాక్షి సిన్హా తన సహనటి మనీషా కొయిరాలకు క్షమాపణలు చెప్పినట్లు వెల్లడించారు. 'నాకు మనీషా అంటే ఎంతో ఇష్టం. 'హీరామండి: ది డైమండ్ బజార్' వెబ్‌సిరీస్ మొత్తం చూసిన తర్వాత ఆమెకు క్షమాపణలు చెప్పాను. కొన్ని సన్నివేశాల్లో భాగంగా ఆమెతో దురుసుగా ప్రవర్తించాను. సిరీస్ చూశాక నేను వాటిని ఎలా చేయగలిగాను అనిపించింది. అందుకే సారీ చెప్పాను. ఆమె గొప్ప నటి. తన సహనటులను ఎంతో ప్రోత్సహిస్తారు. షూటింగ్ మొత్తం సరదాగా గడిపాం. అంత గొప్ప నటితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. మళ్లీ ఆమెతో నటించే రోజు కోసం ఎదురుచూస్తున్నా' అన్నారు. ఇక సంజయ్ లీలా భన్సాలీ గురించి మాట్లాడుతూ.. 'ఆయన దర్శకత్వంలో నటిస్తే కష్టపడాల్సిన అవసరం లేదు. సీన్‌కు ముందే అన్ని విషయాలు చర్చిస్తారు. భన్సాలీ నన్ను మెచ్చుకోవడం ఎప్పటికీ మర్చిపోలేను. ఇంత గొప్ప పాత్రను ఇచ్చినందుకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటాను' అని చెప్పారు. 'హీరామండి'లో సోనాక్షీ ద్విపాత్రాభినయం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఆమె నెగెటివ్ ఛాయలున్న పాత్రల్లో కనిపించారు. వేశ్యల జీవితాల ఆధారంగా ప్రముఖ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ రూపొందించిన ఈ సిరీస్‌లో మనీషా కొయిరాలా, అదితిరావు హైదరి, రిచా చద్దా, షర్మిన్ సెగల్, సంజీదా షేక్ ఇతర కీలకపాత్రలు పోషించారు. దీనిపై బాలీవుడ్‌స్టార్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు.

# సూర్యకు జోడీగా బుట్టబొమ్మ

సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. 2డి ఎంటర్‌టైన్‌మెంట్స్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా జూన్ తొలి వారం నుంచి అండమాన్ దీవుల్లో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో పడింది చిత్ర బృందం. ఇందులో భాగంగా సూర్యకు జోడీగా పూజా హెగ్డేను ఖరారు చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఈ




విషయంపై ఆమెతో సంప్రదింపులు పూర్తయినట్లు తెలిసింది. ప్రేమ, వినోదం, యాక్షన్ అంశాలతో నిండిన ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రూపొందనుంది. తొలి షెడ్యూల్ దాదాపు 40రోజులకు పైగా సాగనున్నట్లు తెలుస్తోంది. దీంట్లో మలయాళ నటుడు జోజు జార్జ్ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. సంతోష్ నారాయణన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# సంగ్రామ్ భలేరావ్‌గా రణ్‌వీర్ సింగ్



సంగ్రామ్ భలేరావ్‌గా 'సింగమ్ అగైన్'తో అలరించేందుకు సిద్ధమవుతున్నాడు బాలీవుడ్ కథానాయకుడు రణ్‌వీర్ సింగ్. రోహిత్ శెట్టి దర్శకత్వంలో రానున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రమిది. రణ్‌వీర్ తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను ఈ నెలాఖరులోగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని సమాచారం. ఈ షూటింగ్ పూర్తయ్యాక అదిత్య ధర్‌తో ఓ సినిమాని ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. దానికి 'ధురంధర్' అనే టైటిల్‌ని ఖరారు చేసినట్టు తెలిసింది. 'ఈ కలయికలో రానున్న తొలి చిత్రం కాబట్టి చిత్రబృందం ఈ సినిమాని ఎంతో ప్రత్యేకంగా తెరకెక్కించనుంది. ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ని రాజకీయాలు, గ్యాంగ్‌వార్ నేపథ్యంలో రూపొందించనున్నారు. జూన్‌లో దీని చిత్రీకరణను మొదలుపెట్టనున్నారు' అని సన్నిహితవర్గాలు తెలిపాయి.

# ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ చేసిన పనికి ఫ్యాన్స్ ఫిదా




ఐపీఎల్ 2024 సీజన్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ అదరగొడుతోంది. గతంలో ఎన్నడూలేనంతగా భారీ స్కోర్లతో ప్రత్యర్థులపై విరుచుకుపడుతోంది. బౌలింగ్ లోనూ రాణిస్తూ వరుసగా విజయాలు సాధిస్తోంది. గత మూడేళ్లుగా ప్లే ఆఫ్స్ కు చేరుకోలేక, పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానం కోసం పోటీ పడిన ఎస్ ఆర్ హెచ్ ఈ సీజన్ లో టైటిల్ ఫేవరేట్ గా నిలిచింది. లీగ్ దశలో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఆ జట్టు ప్లే ఆఫ్ కు చేరుకుంది. ఆఖరి మ్యాచ్‌లోనూ గెలిస్తే సన్ రైజర్స్ పాయింట్ల పట్టికలో ఏకంగా టాప్ – 2 కు చేరుకుంటోంది. దీంతో ఎస్ ఆర్ హెచ్ అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు. ఇదే జోరు కొనసాగించి ఐపీఎల్ ఛాంపియన్ గా నిలవాలని ఆకాంక్షిస్తున్నారు. కాగా ఎస్ఆర్‌హెచ్ ఈ రేంజ్‌లో దూకుడుగా ఆడడానికి కారణం కెప్టెన్ కమిన్స్ కూడా ప్రధాన కారణమని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో ఆసీస్ ను విశ్వవిజేతగా నిలిపిన కమిన్స్ ఇప్పుడు ఎస్ఆర్‌హెచ్ ను కూడా ఐపీఎల్ ఛాంపియన్ గా నిలబెట్టడంలో తన వంతు కృషి చేస్తున్నాడు. దీంతో అభిమానులు, నెటిజన్లు కమిన్స్ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. అయితే తాజాగా మరో మంచి పని చేసి అభిమానుల హృదయాలు గెల్చుకున్నాడీ ఆసీస్ కెప్టెన్. వివరాల్లోకి ఎస్ఆర్‌హెచ్ తర్వాతి మ్యాచ్ పంజాబ్ కింగ్స్ తో ఆడనుంది. ఆదివారం (మే19) ఉప్పల్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. కాగా ఈ మ్యాచ్ కు ముందు కాస్త విశ్రాంతి తీసుకున్నాడు కెప్టెన్ కమిన్స్. ఇందులో భాగంగా శుక్రవారం హైదరాబాద్ నగరంలోని ఓ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లాడు. అక్కడి పాఠశాల మైదానంలో విద్యార్థులతో సరదాగా క్రికెట్ ఆడాడు. కొంతమంది పిల్లలు కమిన్స్ కు బౌలింగ్ చేశారు. ఆ తర్వాత ఎస్ ఆర్ హెచ్ కెప్టెన్ ? వికెట్ కీపింగ్ చేస్తూ ఆకట్టుకున్నాడు. ఆసీస్ కెప్టెన్ తమతో కలిసిపోయి క్రికెట్ ఆడడంపై పిల్లలు బాగా ఎంజాయ్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఇది చూసిన అభిమానులు ఫిదా అవుతున్నారు. 'ఛాంపియన్ ప్లేయర్ తో క్రికెట్ ఆడడం ఆ పిల్లలకు ఎప్పటికీ గుర్తుండి పోతుంది.' 'నువ్వు గ్రేట్ కమిన్స్ మావా', ' విద్యార్థుల ముఖాల్లో నవ్వులు నింపినందుకు సంతోషంగా ఉందంటూ కమిన్స్‌కు ధన్యవాదాలు చెబుతున్నారు ఫ్యాన్స్.

# సానియాపై పాక్ నటుడి కామెంట్స్‌పై నెటిజన్ల ఫైర్

పాకిస్తాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్, నటి సనా మాలిక్ ప్రస్తుతం హనీమూన్ మూడ్ లో ఉన్నారు. ఈ ఏడాది జనవరిలో వీరి వివాహం జరగ్గా, ఇప్పుడు అమెరికాలో హనీమూన్ ఎంజాయ్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారీ కపుల్. మరోవైపు షోయబ్ మాలిక్ తో విడాకుల అనంతరం సానియా మీర్జా దుబాయ్ కి షిఫ్ట్ అయింది. ప్రస్తుతం తన కుమారుడి ఆలనా పాలనలో బిజిబిజీగా ఉంటోంది తప్పితే షోయబ్ మూడో పెళ్లి ముచ్చట గురించి ఎలాంటి కామెంట్లు చేయలేదు. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది. స్ఫూర్తిదాయకమైన సందేశాలను షేర్ చేస్తూ తనకు తాను ధైర్యం చెప్పుకుంటోంది. అయితే షోయబ్ తో విడాకుల తర్వాత సానియా కూడా రెండో పెళ్లి చేసుకుంటుందని ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై సానియా కానీ, ఆమె కుటుంబ సభ్యులు కానీ పట్టించు కోలేదు. అయితే ఇలాంటి పుకార్లు మాత్రం ఆగడం లేదు. తాజాగా ఓ పాకిస్థానీ నటుడు షోయబ్ మూడో పెళ్లి చేసుకున్నట్లు, సానియా మీర్జా కూడా రెండో పెళ్లి చేసుకోవాలని సలహా ఇచ్చాడు. మళ్లీ పెళ్లి చేసుకోమని సానియా మీర్జాకు పాక్ ప్రముఖ నటుడు నబీల్ జాఫర్ సలహా ఇచ్చాడు. ఓ పాకిస్థానీ టీవీ షోలో అతను ఈ కామెంట్లు చేశాడు. దీనికి సంబంధించిన వీడియో, కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'ఎవరైనా మహిళ విడాకులు తీసుకుంటే కచ్చితంగా మళ్లీ పెళ్లి చేసుకోవాల్సిందే. మహిళ జీవితం ఒక వ్యక్తితో ముగియకూడదు. మీకంటూ ఓ జీవిత భాగస్వామి ఉండాలి. షోయబ్ మాలిక్ మూడో పెళ్లి చేసుకున్నాడు. ఇప్పుడు సానియా మీర్జా కూడా రెండో పెళ్లి చేసుకోవాలి' అని జాఫర్ కామెంట్స్ చేశాడు. అయితే ఈ పాకిస్థానీ నటుడు ఇచ్చిన సలహా అభిమానులు, నెటిజన్లకు అస్సలు నచ్చలేదు. దీంతో జాఫర్ పై తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు. ' సానియా మీర్జా వ్యక్తిగత జీవితం గురించి చాలా తక్కువ మాట్లాడండి. ఆమె ఏమి చేయాలి? ఏమి



చేయకూడదు అనే దానిపై మిమ్మల్ని సలహా అడిగారా? పెళ్లి చేసుకోవాలా వద్దా అన్నది ఆమె నిర్ణయం' అంటూ పాక్ నటుడికి హిత బోధ చేశారు నెటిజన్లు.

## విదేశీ విద్యానిధికి దరఖాస్తుల ఆహ్వానం

**జగిత్యాల మే 18(ప్రజామంటలు):**
2024-25 సంవత్సరానికి జగిత్యాల జిల్లాలోని విదేశాల్లో చదివే గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనానికి దరఖాస్తులు చేసుకోవాలని విదేశాల్లో మాస్టర్స్ స్థాయి పిహెచ్.డి. పోస్ట్, డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రాంనందు చదవాలనుకునే గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈ పథకానికి అర్హులని ఎంపికైన గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 31 లోగా https://overseas. tribal.gov.in 25522 అవకాశాన్ని సద్విని యోగము చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతులు



**బీర్పూర్ మే 18(ప్రజా మంటలు)**
తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని... కొనుగోళ్లు వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలం నర్సింహుల పల్లి వద్ద రైతులు రోడ్డు ఎక్కారు... కొనుగోళ్లు ఆలస్యంతో ఇబ్బందిఇబ్బంది పడుతున్నామని అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోయి నష్టం వాటిల్లుతుందని, తూకం లో కోత విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.. వారం త్వరగా కొనుగోళ్లు పూర్తి చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

**ఎల్కతుర్తి మండలంలోని పలు వడ్ల కేంద్రాలను పరిశీలించి**

## రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్



**ఎల్కతుర్తి మే 18 ప్రజా మంటలు**
ఎల్కతుర్తి మండలంలోని దామెర చింతలపల్లి బావు పేట కొనుగోలు సెంటర్లో ఆరబోసిన వడ్లు మొలకెత్తుతున్న ధాన్యాన్ని తెలంగాణ రైతు రక్షణ సమితి సభ్యులు రైతులతో కలిసి సందర్శించడం జరిగింది. అనంతరం రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని అధికారులు ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రైతులతో కలిసి సంబంధిత అధికారి కార్యాలయం ముట్టడిస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొక్కు తిరుపతి కార్యదర్శి కోదాటి మాధవరావు రైతులు పాల్గొన్నారు.

## భూభాగోతంతో ఆలయ పూజారి కిడ్నాప్

**చిత్రహింసలు పెట్టి కట్టిపడేసిన దుండుగుల**
**తప్పించుకుని వచ్చి పోలీసులకు ఫిర్యాదు**

**చిత్తూరు,మే18:** కొందరు దుర్మార్గులు తాము చేసిన పని ఎక్కడ బయటపడుతోందననే భయంతో ఓ గుడి పూజారిని కిడ్నాప్ చేశారు. ఆపై చిత్రహింసలకు గురి చేశారు. తాము పోలీసులమంటూ వచ్చి తీసుకెళ్లిన దుండగులు.. నరకం చూపించారు. ఎలాగోలా వారి చెర నుంచి పూజారి తప్పించుకుని పోలీసులను ఆశ్రయించగా.. అసలు విషయం బయటపడింది. ఇంతకీ పూజారిని ఎవరు కిడ్నాప్ చేశారు? ఎందుకు కిడ్నాప్ చేశారని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోని గంగాదర నెల్లూరు మండలం అంకాల పరమేశ్వరి గుడి పూజారి రామచంద్రన్‌ను దుండగులు కిడ్నాప్ చేశారు. 15 రోజుల ముందు కిడ్నాప్ జరగగా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు చెప్పిన వివరాల ప్రకారం.. నిందితులు కొందరు తమిళనాడు పోలీసులమంటూ వచ్చారు. అలా తీసుకెళ్లిన దుండగులు.. వారం రోజుల పాటు చిత్రహింసలకు గురి చేశారు. వారి నుంచి తప్పించుకుని బటయపడిన రామచంద్రన్.. పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు 12 మంది నిందితులపై కిడ్నాప్, హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. కిడ్నాప్ ఘటనలో ప్రధాన నిందితుడు కొత్తపల్లి మిట్ట వద్ద గల స్మార్ట్ డివి చైర్మన్, అగరమంగళం అంకాల పరమేశ్వరి ఆలయ ట్రస్ట్ చైర్మన్ తాళ్ల దీపక్ కుమార్‌గా గుర్తించారు. అతనిపై కేసు నమోదు చేశారు. కాగా, ఈ కేసులో ప్రధాన నిందితుడైన దీపక్ కుమార్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో అగరమంగళం గ్రామస్తుడు రామచంద్రన్.. గతంలో అంకాల పరమేశ్వర ఆలయ పూజారిగా ఉన్నారు. అగర మంగళం అంకాల పరమేశ్వరి ఆలయ భూములను దీపక్ కుమార్ మాయమాటతో లాగేసుకుని ట్రస్ట్ ఏర్పాటు చేశాడు. అయితే, ప్రస్తుతం రామచంద్రన్ ఎదురు తిరుగుతాడేమోనన్న భయంతో అతన్ని కిడ్నాప్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారు నిందితులు. దీపక్ కుమార్ తమిళ పోలీసుల పేరు చెప్పి తనను తీసుకెళ్లారని, చిత్రహింసలకు గరి చేసి.. మత్తు మంచి ఇచ్చి చంపే ప్రయత్నం చేశారని బాధితుడు రామచంద్రన్ ఆరోపించాడు. అయితే, రామచంద్రన్ కిడ్నాపర్ల చెర నుంచి తప్పించుకుని పోలీసులను ఆశ్రయించడంతో అసలు కథ అడ్డం తిరిగింది. వారిపై కేసు నమోదైంది.

# కేయూ వీసీ ప్రొ. రమేష్ పై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశాలు

### అకుట్ ఫిర్యాదుపై స్పందించిన ప్రభుత్వం

**హనుమకొండ మే 18 (ప్రజామంటలు):**
గత మూడేళ్లలో కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రో. తాటికొండ రమేష్ చేసిన అవినీతి అక్రమాలపై అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యునివర్సిటీ టీచర్ల సంఘం జనవరి 14 మరియు జనవరి 24 న రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు విద్యాశాఖ కార్యదర్శికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం డైరెక్టర్ జనరల్, విజిలెన్స్ కు విచారణ కొరకు ఈ రోజు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా ఆ సంఘం జనరల్ సెక్రటరీ డా మామిడాల ఇస్తారి మాట్లాడుతూ.... గత మూడేళ్లలో వీసీ ప్రో. తాటికొండ రమేష్ టీచర్ల, విద్యార్థుల వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అనేక అక్రమాలకు పాల్పడ్డారని అనేక సార్లు గతంలో కేయూ పాలక మండలి కి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చివరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని అన్నారు.

**అక్రమంగా అడ్జస్ట్ ఫ్యాకల్టీ నియామకాలు**
ప్రభుత్వ ఉత్తర్వులను దిక్కరిస్తూ, యూనివర్సిటీ చట్టానికి వ్యతిరేకంగా, యూజీసీ నిబంధనలకు తుంగలో తొక్కి 16 మంది రిటైర్ ఫ్యాకల్టీ ను అడ్జంట్ ఫ్యాకల్టీ గా నియమించి నెలకు రూ 8 లక్షలు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని అన్నారు.

**భూ ఆక్రమణ దారులతో పాలన సాగించిన వీసీ**
కేయూ ఏ ఆర్ గా పనిచేస్తూ అక్రమంగా కేయూ సర్వే నెంబర్ 229 ను 235 గా మార్చుకొని ఇండ్లు కట్టుకున్న పెండ్లి అశోక్ బాబు ను ల్యాండ్ కమిటీ తొలగించినా కూడా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంతో ఫిర్యాదు చేయవలసి వచ్చిందని అటువంటి వారిని ప్రోత్సహిస్తూ చేసిన వీసీ పాలనపై ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని అన్నారు.

**వీసీ సీనియర్ ప్రొఫెసర్ ప్రమోషన్ అక్రమం**
రిటైర్ అయ్యే ఒక రోజు ముందు అర్ధరాత్రి దొంగ చాటుగా వీసీ రమేష్, మరియు అప్పటి రిజిస్ట్రార్ శ్రీనివాస్ లు అక్రమంగా సీనియర్ ప్రొఫెసర్ ప్రమోషన్ తీసుకున్నారని, వారి ప్రమోషన్ కొరకు వారే నోటిఫికేషన్ ఇచ్చుకొని సబ్జెక్ట్ నిపుణుల ఆమోదం కొరకు నిర్వహించిన పాలక మండలి సమావేశంలో పాలక మండలి చైర్మన్, సెక్రెటరీ లేకుండానే నిర్వహించి అక్రమ ప్రమోషన్లకు పాల్పడ్డారని అన్నారు. వీసీ ప్రొఫెసర్ ప్రమోషన్ కు సంబంధించిన ప్రొసీడింగ్స్ పూర్తి పాలక మండలి ఆమోదం లేదని ప్రొఫెసర్ ప్రమోషన్ కూడా చెల్లదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**అర్హత లేకున్నా వీసీ నియామకం**




వీసీ నియామకానికి 10 సంవత్సరాల ప్రొఫెసర్ అనుభవం తప్పని సరి అని యూజీసీ నిబంధనలు చెప్తున్నా గత ప్రభుత్వం వీసీ రమేష్ కు 10 సంవత్సరాల ప్రొఫెసర్ అనుభవం లేకున్నా కూడా వీసీ గా నియమించారని అన్నారు. అర్హత లేని వీసీ పాలన వలన టీచర్లు, విద్యార్థులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు అనేక రకాల ఇబ్బందులు పడ్డారని, వ్యక్తిగత కక్షలకు పాల్పడుతూ అక్రమంగా బదిలీలు, పాలన పదవులు, అక్రమ డిప్యూటేషన్ లు చేశారని అన్నారు.

**ప్రైవేట్ కేసుకు లక్షల ప్రభుత్వ ధనం దుర్వినియోగం**
వీసీ తన అనర్హత కేసును వాదించడం కోసం సంబంధం లేని అడ్వకేట్ కు రూపాయలు ఐదు లక్షలు చెల్లించారని అన్నారు. వర్సిటీ తరుపు నుండి వాదించడానికి స్టాండింగ్ కౌన్సిల్ వుండగా అదనంగా మరో అడ్వకేట్ తో వకాలత్ వేయించి, వకాలట్ వేయని అడ్వకేట్ కు ఐదు లక్షలు చెక్కించిన విషయంపై కూడా ఫిర్యాదులో పేర్కొన్నారని అన్నారు. గత నెలరోజులుగా ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ అక్రమంగా తనకు ఇష్టం వచ్చినట్లు బదిలీలు, పాలన పదవులు చేస్తూ పక్షపాత వైఖరి ప్రదర్శించారని అన్నారు.

# పల్నాడు జిల్లా కలెక్టర్‌గా లట్కర్ శ్రీకేశ్ బాలాజీ

**- మూడు జిల్లాలకు కొత్త ఎస్పీల నియామకం**
**- తిరుపతికి హర్షవర్ధన్, పల్నాడుకు మల్లికాగార్గ్ - అనంతపురం ఎస్పీగా గౌతమిశాలి**

**అమరావతి,మే18:** పల్నాడు జిల్లా కలెక్టర్‌గా లట్కర్ శ్రీకేశ్ బాలాజీతో పాటు మూడు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. పల్నాడు ఎస్పీగా మల్లికా గార్గ్, తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్, అనంతపురం ఎస్పీగా గౌతమి సాలిని నియమించింది. ఏపీలో పోలింగ్ రోజు, ఆ తర్వాత చెలరేగిన హింసపై కేంద్ర ఎన్నికల సంఘంతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీతో భేటీ తర్వాత అసహనం వ్యక్తం చేస్తూ మూడు జిల్లాలకు చెందిన కీలక ఉన్నతాధికారులపై కొరడా ఝుళిపించింది. పల్నాడు, అనంతపురం జిల్లా ఎస్పీలపై సస్పెన్షన్ వేటు వేసిన ఈసీ.. ఇద్దరినీ వెంటనే విధుల్లోంచి తప్పించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్, డీజీపీలను ఆదేశించింది. అలాగే, పల్నాడు జిల్లా కలెక్టర్, తిరుపతి ఎస్పీలను బదిలీ చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఏపీలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన అల్లర్లు తీవ్ర కలకలం రేపాయి. పోలింగ్ జరిగిన మరుసటి రోజు కూడా చాలా చోట్ల టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణ చోటు చేసుకుంది. ఈ అల్లర్లను సీరియస్ గా తీసుకున్న ఈసీ ఆయా జిల్లాల ఎస్పీలను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. సస్పెండ్ చేసిన ఎస్పీల స్థానంలో కొత్త ఎస్పీలను నియమిస్తూ ఎన్నికల సంఘం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతి జిల్లా ఎస్పీగా హర్షవర్ధన్, పల్నాడు జిల్లా ఎస్పీగా మల్లికాగార్గ్, అనంతపురం జిల్లా ఎస్పీగా గౌతమిశాలిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే పల్నాడు జిల్లా కలెక్టర్ గా లట్కర్ శ్రీకేష్ బాలాజీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ ముగిసిన తర్వాత పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో అల్లర్లు జరిగాయి. దీంతో ఎన్నికల కమిషన్ వెంటనే చర్యలు చేపట్టి మూడు జిల్లాల్లో ఉన్న ఎస్పీలను బదిలీ చేసింది. దీంతో ఈ పోస్టులు ఖాళీ అయ్యాయి. ఎస్పీ స్థాయి ఐపీఎస్ అధికారులు లేరని.. మూడు పోస్టులకు ఏపీ ప్రభుత్వం ఐదుగురు పేర్లతో కూడిన ప్యానల్‌ను పంపించింది.

శనివారం ఉదయం మళ్లీ సీఎస్ జవహర్‌రెడ్డికి ఎన్నికల కమిషన్ లేఖ పంపించింది. ఒక్కో ఎస్పీ పోస్ట్‌కు ముగ్గురు పేర్ల చొప్పున ప్యానల్ పంపాల్సిందేనని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఒక్కో ఎస్పీ పోస్ట్‌కు ముగ్గురేసి అధికారుల పేర్లను సీఎస్ పంపించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పల్నాడు, అనంతపురం, తిరుపతి ఎస్పీ పోస్ట్‌లకు ఎన్నికల సంఘం ఎస్పీలను నియమించింది. పల్నాడు జిల్లాకు కొత్త కలెక్టర్‌గా లత్కర్ శ్రీకేశ్ బాలాజీని ఎన్నికల కమిషన్ నియమించింది. మరోవైపు ఇప్పటివరకు పల్నాడు కలెక్టర్‌గా ఉన్న తొలేటి శివశంకర్‌ను ఇటీవల ఈసీ బదిలీ చేసిన విషయం తెలిసిందే. పల్నాడులో జరిగిన హింసాత్మక సంఘటనలు నేపథ్యంలో శివశంకర్‌ను బదిలీ చేశారు.

# అంగన్‌వాడీ టీచర్ హత్య కేసు ఛేదించిన పోలీసుల

**- అత్యాచారం చేసి, హత్య చేసినట్లు గుర్తింపు - నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు**

**ములుగు,మే18:** ములుగు జిల్లాలో రెండు రోజుల క్రితం జరిగిన అంగన్వాడీ టీచర్ మర్డర్ మిస్టరీని 48 గంటల్లోనే పోలీసులు ఛేదించారు. ఆమె హత్య జిల్లాలో సంచలనం సృష్టించడంతో పోలీసు లు సవాల్‌గా తీసుకున్నారు. విధులు ముగించు కొని ఇంటికి బయలుదేరిన ఆ మహిళ తాడ్వాయి శివారు అడవిలో దారుణంగా హత్యకు గురైంది. ఈ మర్డర్ మిస్టరీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తాడ్వాయి పోలీసులు 48 గంటల వ్యవధిలోనే ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఏటూరు నాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన రడం సుజాత అనే మహిళ తాడ్వాయి మండలం కాటాపూర్‌లో అంగన్ వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తుంది. విధులు ముగించుకొని ఇంటికి బయలుదేరిన సుజాత ఎంతసేపటికీ ఇంటికి రాలేదు. అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. విచారణ జరుపుతున్న క్రమంలోనే సుజాత శవమై విగతజీవిగా కనిపించింది. తాడ్వాయి మండలం నాంపల్లి శివారు అడవిలోకి తీసుకెళ్ళిన దుండగులు చున్నీతో గొంతు నులిమి హత మార్చారు. ఈ హత్యకు ముందు ఆమెపై అత్యాచారం జరిగిన ఆనవాళ్లు గుర్తించారు. అంగన్ వాడీ టీచర్ మర్డర్ మిస్టరీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి కేవలం 48 గంటల వ్యవధిలోనే కేసును ఛేదించారు. సీసీ కెమెరా ఫుటేజ్ / టెక్నిక ల్ డేటా ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు వివరాలు మీడియా ముందు వెల్లడించారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**బిజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్**



**భీమదేవరపల్లి మే 18 (ప్రజామంటలు):**
పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బిజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ అన్నారు. భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో శనివారం ఆయన మాట్లాడుతూ, పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని 500 బోనస్ ప్రకటించాలని పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలు త్వరగా జరగకపోవడంతో ధాన్యం తడిసి ముద్దయి మొలకెత్తుతున్న నేటికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల సమీక్ష సమీక్ష చేయలేదని, చిత్తశుద్ధి అంతకన్న లేకపోవడంతో ఈ రోజున భీమదేవరపల్లి మండలంలో కొత్తకొండ గ్రామంలో పంట పొలాల దగ్గర కు వెళ్లి తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి వారికి ధైర్యాన్ని ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ఎలాంటి కటింగ్ లు లేకుండా తడిదాన్యం కొనుగోలు చేసి క్వింటాలుకు 500/-రూ.ల బోనస్ ప్రకటించి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని, 2 లక్షలు రుణమాఫీ వెంటనే ప్రకటించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గండు సారయ్య, మండల ప్రధానకార్యదర్శులు, గుండెల్లి సదానందం, గోదాల సంపత్, శ్రీరామోజు శ్రీనివాస్, దొంగల వేణు, వేముల ప్రసాద్, బండారి కర్ణాకర్, అయిత సాయి, రాణా ప్రతాప్, మాద్గుల దయాకర్, కంకల సదానందం, బొజ్జపురి పృథ్వీరాజ్, లక్కీరెడ్డి మల్లారెడ్డి, సోప్పరి నవీన్, గుంటి ప్రవీణ్, రమేష్ పాల్గొన్నారు.

## లండన్ చేరుకున్న సిఎం జగన్ దంపతులు

**31న తిరిగి ఎపికి రానున్నట్లు సమాచారం**

**అమరావతి,మే18:**
విదేశి పర్యటనలో భాగంగా ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శనివారం లండన్‌కు చేరుకున్నారు. శుక్రవారం రాత్రి ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి బయలు దేరిన జగన్ దంపతులు ఉదయం లండన్‌లోని లూటన్ ఎయిర్‌పోర్టులో దిగారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులు జగన్‌కు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు వద్ద జగన్ అభిమానులు ఆయన కరచాలనం చేసి సెల్ఫీలు దిగారు. ఏపీలో ఎన్నికలు జరిగిన తరువాత వైఎస్ జగన్ సీబీఐ కోర్టు అనుమతితో విదేశాల్లో పర్యటిస్తు న్నారు. ఈనెల 31 వ తేదీ వరకు ఆయన లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ దేశాల్లో పర్యటించనున్నారు. విజయవాడలో జగన్‌కు మంత్రులు జోగి రమేష్, కొట్టు సత్యనారాయణ, ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ విప్‌లు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, సామినేని ఉదయభాను, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, మొండితోక అరుణ్ కుమార్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డిలు సెండాఫ్ ఇచ్చారు.

## పెళ్లి బట్టలకు వెళ్లి అనంతలోకాలకు

**రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దుర్మరణం**

**అనంతపురం,మే18:** మరికొద్ది రోజుల్లోనే ఆ ఇంట పెళ్లి జరగనుంది. ఇంతలోనే విధి వక్రించింది. పెళ్లి బట్టలు కొనుగోలు చేసి వస్తుండగా ఘోర ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. అనంతపురం జిల్లా గుత్తి సమీపంలో శనివారం ఉదయం ఈ విషాద ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతపురంలోని రాణినగర్ కు చెందిన ఏడుగురు హైదరాబాద్ నుంచి అనంత జిల్లాకు కారులో బయలుదేరారు. ఈ క్రమంలో గుత్తికి 4 కిలోమీటర్ల దూరంలో ఓ దాబా వద్ద కారు అదుపు తప్పి డివైడర్ ను ఢీకొట్టి ప్రమాదానికి గురైంది. అదే సమయంలో అనంత నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న లారీ, ఈ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు స్పాట్ లోనే చనిపోగా.. మరో ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## నిర్మాణ గోడ కూలి ఇద్దరు మృతి

**అనంతపురం,మే18:** అనంతపురం జిల్లా కూడేరు మండలం గొటుకూరు దగ్గర ఓ ప్రవేట్ వెంచర్ ఆర్చ్ నిర్మాణ గోడ కూలి ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు అక్కడికక్కడే శనివారం మృతి చెందారు. మరొక కార్మికుడు ప్రణాపాయ స్థితిలో ఉంటే మరొకరిని అనంతపురంలోని ఆసుపత్రికి తరలి0చారు. కూలిన గోడలో మరో ఇద్దరు కూలీలు ఇరుక్కుపోయినట్లు సమాచారం. ఓ ప్రవేట్ వెంచర్ కు ఆర్చ్ నిర్మాణం కోసం పిల్లర్లు వేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. అయితే మృతి చెందిన కార్మికులు బీహార్ చెందిన వారుగా చెబుతున్నారు.

## మెదక్ అభ్యర్థి వెకట్రామిరెడ్డిని అరెస్ట్ చేయాలి

**డిజిపిని కలిసి కోరిన రఘునందన్ రావు**

హైదరాబాద్,మే18: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్ రామిరెడ్డిని అరెస్ట్ చేయాలని బీజేపీ నేత రఘునందన్ రావు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో వెంకట్ రామిరెడ్డి పాత్ర ఉందని మాజీ డీసీపీ రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఇచ్చాడు. వెంటనే వెంకట్ రామిరెడ్డిని అరెస్టు చేయాలని డీజీపీని కలిసి రఘునందన్ రావు ఫిర్యాదు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వెంకట్ రామిరెడ్డికి సంబంధించిన మూడు కోట్లు తరలించినట్లు రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఇచ్చారన్నారు. అయితే ఇప్పటివరకు వెంకట్ రామిరెడ్డిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com